
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త



మంగళవారం 20, ఫిబ్రవరి 2024 16 పేజీలు

## పకడ్బందీ పరీక్షల నిర్వహణపై.. ఫోకస్



2వ పేజీలో...

- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- పొరపాట్లు జరగకుండా చూడాలని సర్కారు ఆదేశం
- ఈ నెల 28 నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

## ఖమ్మం మార్కెట్‌కు పోటెత్తిన.. ఎర్ర బంగారం

**ఖమ్మం,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు ఎర్ర బంగారం భారీగా అమ్మకానికి వచ్చింది. సోమవారం 85వేల బస్తాలను రైతాంగం అమ్మకానికి తెచ్చారు. దీంతో యార్డు పూర్తిగా నిండిపోయింది. సోమవారం గ్రేడ్ 1 మిర్చికి జెండా పాటగా క్వింటా రూ. 20,850ధర పలికింది. మిర్చి గ్రేడ్ ను బట్టి రూ. 18వేలు పైబడి నుంచి ధర పెట్టి వ్యాపారులు కొనుగోలు చేశారు. ఈ నెల 16న దేశవ్యాప్తంగా బంద్, శని,ఆదివారం సెలవుదినం కావడంతో యార్డుకు మిర్చి బస్తాలు భారీగా వచ్చినట్లు మార్కెట్ గ్రేడ్ వన్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటుగా నల్గొండ, మేళ్ళచెర్వు, కృష్ణా, సూర్యాపేట, కోదాడ, మహబూబాబాద్ జిల్లాలతో పాటు తెలంగాణ ఆంధ్రా సరిహద్దు గ్రామాల నుంచి రైతులు తమ మిర్చి పంటను ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు తరలించారు.

- మిర్చి యార్డ్‌కు వచ్చిన 85వేల బస్తాలు
- ధర తగ్గించి కొనుగోలు చేస్తున్న కేటుగాళ్ళు
- నాణ్యత పేరుతో గోల్మాల్
- జెండా పాట
- తీవ్ర అన్యాయానికి గురి అవుతున్న అన్నదాత



2వ పేజీలో...

## తెలంగాణ కుంభమేళాకు.. కదిలిన జనం



2 లో..

- దారులన్నీ జాతరవైపే...
- భారీగా తరలి వెళ్తున్న జిల్లా వాసులు
- మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 19 – ప్రభాతవార్త:**

తెలంగాణ కుంభమేళా అని పిలువబడే మేడారం సమ్మక్క సారలమ్మ తల్లి జాతరకు భక్తులు తండోపతండాలుగా తరలి వెళ్తున్నారు. ఈ నెల 21,22,23,24 తేదీల్లో జాతర ప్రధాన ఘట్టం జరగనుండటంతో జిల్లా కేంద్రం నుంచి వేల సంఖ్యలో ప్రజలు అమ్మవార్లను దర్శించుకునేందుకు కదిలారు. గత రెండు రోజులుగా భక్తుల రద్దీ మరీ ఎక్కువైంది. అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకునేందుకు కుటుంబ సమేతంగా చిన్నాపెద్దా అందరూ కలిసి మెలిసి వెళ్తుండటంతో దారులన్నీ జాతరవైపే అనిపిస్తున్నాయి.

## నెంబర్ వన్.. నకిలీ!



2వ పేజీలో...

ఇల్లెందు, ప్రభాతవార్త:

- బ్రాండెడ్ ముసుగులో సాధారణ బియ్యం విక్రయం
- జిల్లాలో జోరుగా కొనసాగుతున్న నకిలీ దందా
- ఇటీవల ఇల్లెందులో పెట్రేగిపోతున్న నఖిలీ బియ్యం
- ప్రజల సొమ్మును దోచుకుంటున్న డీలర్లు, ఏజెంట్లు
- రెండు విధాలుగా నష్టపోతున్న ప్రజానీకం

## అన్నదాత కంట.. కన్నీళ్లు



**భట్టి సారూ .. రైతన్నల గోస వినండి**

- చేతికొచ్చిన పంట ఎండిపోతున్న దుస్థితి
- అడుగంటిన భూగర్భ జలాలు
- బోర్లలో నీళ్లులేక అల్లాడుతున్న రైతులు
- సాగర్ జలాలు విడుదల చేయకపోతే రైతులకు భారీ నష్టం

చింతకాని, ప్రభాతవార్త

ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో కళ్ల ఎదుటే ఎండిపోతున్నా ఏమి చేయలేని

8 లో..

## చైర్‌పర్సన్‌పై.. వీగిన అవిశ్వాసం

- నిజాయితీ వైపే అడుగులు వేసిన కౌన్సిలర్లు
- నిజాయితే గెలిచింది : కాపు సీతాలక్ష్మీ

కొత్తగూడెం, ఫిబ్రవరి 19 – ప్రభాతవార్త:



2వ పేజీలో...

# తెలంగాణ కుంభమేళాకు కదిలిన జనం

**(మొదటి పేజీ తరువాయి..)**

తల్లులను తనివితీరా దర్శించుకొని తమ నిలువెత్తు బంగారాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకుందామనుకొని అందరూ అందు కు సరిపడా సామాగ్రిని వెంట తీసుకెళ్తున్నారు. వీటితో పాటు ఒక మేక పోతును కూడా తీసుకెళ్తున్నారు. అక్కడే జాతర జరిగే ప్రాంగణంలోనే మేకపోతును బలి ఇచ్చి అక్కడే వంటావార్పు చేసుకొని ఇంటిల్లిపాది కలిసి భోజనం చేసుకునేలా ఏర్పాట్లు చేసుకొని మరీ వెళ్తున్నారు. ప్రైవేట్ వాహనాల్లో వెళ్తే ఛార్జీల మోత మోగిపోతుందని భావించిన వారికి ఆర్టీసీ కల్పించిన ప్రత్యేక వసతులను సద్వినియోగం చేసుకుంటున్నారు. అందరూ ఆర్టీసీ బస్సుల్లోనే జాతరకు తరలి వెళ్తుండటంతో బస్సులన్నీ భక్తులతో కిటకిట లాడుతున్నాయి. మేడారంలో అమ్మవార్లను దర్శించుకొని తిరుగు ప్రయాణంలో కూడా ఆర్టీసీ బస్సు లోనే తమ ఇళ్లకు చేరుతు న్నారు. అమ్మా... తల్లి.. మమ్మల్ని కరుణించమ్మా అంటూ వేడుకుంటున్నారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మీ పథకం లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో అధిక సంఖ్యలో మహిళలు ఈ జాతరకు తరలి వెళ్తున్నారు.

**– దారులన్నీ జాతరవైపే...**

అందరి చూపు మేడారం జాతరవైపే అనిపిస్తోంది. ఎవరిని పలకరించినా సరే మేమంతా మేడారం జాతరకు వెళ్తున్నామనే చెప్తున్నారు. చిన్నాపెద్దా అందరూ కలిసి అమ్మవారి దర్శనానికి వెళ్తుండటంతో పట్టణమంతా సందడి నెలకొంది. ఊళ్లకు ఊళ్లే అందరూ కలిసి మేడారం బైలెల్లి పోతున్నారు. మేడారం జాతరకు వెళ్లే వారి కోసం పలు స్వచ్ఛంద సంస్థలు భకునతల కోసం తాగునీరు, మజ్జిగ, పులిహోర పంపిణీ చేస్తున్నారు. దీంతో పాటు భక్తుల సౌకర్యార్థం వైద్యాధికారులు ప్రత్యేక మెడికల్ శిబిరాలను కూడా ఏర్పాటు చేశారు. భక్తులకు ఎవరికైనా అనారోగ్యంగా ఉంటే వెంటనే వారికి ప్రథమ చికిత్స అందిస్తున్నారు.

**– బస్టాండ్‌లో భక్తుల సందడి... మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు**

తెలంగాణ కుంభమేళ మేడారం జాతరకు వెళ్లే భక్తులతో కొత్తగూడెం బస్టాండ్ కిటకిటలాడింది. పిల్లాపాపలతో , కుటుంబ సమేతంగా భక్తులంతా కొలిచిన వారికి కొంగు బంగారమైన సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకునేందుకు తరలి వెళ్లారు.

ఇందులో భాగంగా ఆదివారం నుంచి జాతరకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. అయితే జాతరకు 140 బస్సులు ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జెండా ఊపి ప్రారంభించారు. భక్తుల రద్దీ పరిగణలోకి తీసుకొని స్థానికంగా ఉండే ప్రైవేట్ బస్సులను అద్దె ప్రాతిపదికన వినియోగించుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కొత్తగూడెం డిపో రనుంఇవ 30 ఆర్టీసీ బస్సులు, 34 ప్రైవేట్ బస్సులు ప్రయాణ సేవలు అందిస్తున్నాయని, వీటి సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం వెంకటేశ్వర్‌రావు, పాల్గొన్నారు.

# నెంబర్ వన్ నకిలీ!

**ఇల్లెందు, ప్రభాతవార్త:**

ఇల్లెందు పట్టణంకు చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగి వ్యాపారి వద్ద మార్కెట్ రేటును బట్టి నెంబర్ వన్ బియ్యాన్ని కొనుగోలు చేశాడు. అధిక రేటు వెచ్చించి కొన్న బియ్యాన్ని వండి చూస్తే అవాక్కయ్యారు. రేషన్ బియ్యంలా అన్నం ముద్దలు ఉండటం, నోటికి రుచి లేకపోవడం ఆ ఉద్యోగి గుర్తించాడు. సాధారణ బియ్యాన్ని వ్యాపారి అంటగట్టాడని అర్థమైంది. మరునాడు వ్యాపారి వద్దకు వెళ్లి బియ్యాన్ని వాపస్ ఇచ్చేందుకు ప్రయత్నించాడు. వ్యాపారి కుదరదంటూ తిరస్కరించాడు. నేను తయారు చేసినవి కావంటూ బుకాయించాడు. మోసమోయానని ఉద్యోగి గమనించి వెనుదిరిగాడు. విషయం ఏమిటో ఆ ఉద్యోగికి అర్థమైంది. ఆ ఉద్యోగి రెండు విధాలుగా నష్టపోయాడు. ఒకటి రేటు విషయం..రెండోది నకిలీ బియ్యం. ఇదోక ఉద్యోగం ఉన్న వ్యక్తి కాదు. ప్రతి నిత్యం పలు చోట్ల చోటుచేసుకుంటున్న పరిణామం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చాలమంది పేద, నిరుపేద, సామాన్య ప్రజలు నాణ్యమైన బియ్యాన్ని తినాలనే ఉద్దేశ్యంతో అధిక రేట్లు వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు. నెంబర్ వన్ బియ్యం పేరుతో నకిలీ బియ్యంను విక్రయిస్తూ వ్యాపారులు, డీలర్లు, ఏజెంట్లు సొమ్ము చేసుకుంటున్నారు.

నాణ్యత బియ్యాన్ని పలు కంపెనీలు తయారు చేస్తున్నాయి. పక్క రాష్ట్రం ఏపీ నుంచి డీలర్లు బియ్యాన్ని దిగుమతి చేసుకుంటున్నారు. పేరుకు బ్రాండెడ్‌గా ఉన్న నిజానికి నకిలీవే అంటగడుతున్నారు. ఎలాగంటే బ్రాండెడ్ ముద్రలు వేసి మార్కెట్లో విక్రయిస్తున్నారు. వివిధ కంపెనీల బ్రాండెడ్ బియ్యం మార్కెట్లో విక్రయిస్తున్న విషయం తెలిసిందే. అందులో ప్రధానంగా కర్నూల్ నెంబర్ వన్, పరివార్, హ్యాపీడేస్, బెల్, కొబ్రాన్, మయూరి గోల్డ్, శ్రీరాం తదితర రకాలు లభ్యమవుతున్నాయి. వీటి ధర క్వింటాకు రూ.4500 పాతమాట, ప్రస్తుతం రూ.5వేల నుంచి రూ.6వేల వరకు డిమాండ్ ఉంది. సాధారణంగా బియ్యాన్ని సూపర్ బజార్, కిరాణా, ప్రయివేటు బియ్యం దుఖాణాల్లో విక్రయిస్తుంటారు. కొందరు దళారులు వ్యాపారస్తులతో చేయికలిపి బియ్యాన్ని తారుమారు చేస్తున్నారు. బ్రాండెడ్ కంపెనీలకు చెందిన ఖాళీ బస్తాలను కొనుగోలు చేసి వాటిలో సాధారణ బియ్యాన్ని నింపి ప్రజలను మోసపుచ్చుతున్నారు. లేదా బ్రాండెడ్ కంపెనీలకు చెందిన లోగో ముద్రలను సృష్టించి బియ్యాన్ని విక్రయిస్తున్నారు. ఆ విధంగా మార్కెట్లో 25 కేజీల బస్తాలను, 50 కేజీల బస్తాలను నింపి ప్రజలకు విక్రయిస్తున్నారు. బ్రాండెడ్ కంపెనీల పేర్లు ఉండటంతో ప్రజలు బియ్యాన్ని పరిశీలించకుండానే కొనుగోలు చేస్తున్నారు. తీరా ఆ బియ్యాన్ని వండినప్పుడు విషయం గుర్తేరుగుతున్నారు. ఒక్కొక్క బస్తాపై దళారులు, వ్యాపారులు కలసి రూ.వేల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఇంకో విషయం ఏమిటంటే మార్కెట్లో దొరికే సాధారణ బియ్యానికి దట్టంగా పాలిష్ వేసి నెంబర్ వన్ బస్తాలలో బియ్యాన్ని నింపి సూపర్ బజార్, కిరాణా దుఖాణాలకు సరఫరా చేస్తున్నారు. ఒక మోసపోయామని గుర్తించినప్పటికీ మరోచోటకి వెళ్లినా ప్రజానికానికి నకిలీ బియ్యాన్ని అంటగడుతున్నారు. ఈ తంతు ప్రతి నిత్యం చోటుచేసుకుంటుంది. సాధారణంగా కొందరు కొనుగోలు చేయక తప్పని పరిస్థితి. మరికొందరు బ్రాండెడ్ బియ్యం పక్కన పెట్టి నేరుగా రౌస్ మిల్లుల వద్దకు వెళ్లి కొనుగోలు చేసుకుంటున్నారు. మరి కొందరు నేరుగా రైతుల వద్దకు వెళ్లి బియ్యాన్ని కొలుగోలు చేసుకుంటున్నారు. ఇది ఇల్లెందు పట్టణమే కాదు జిల్లా వ్యాప్తంగా చోటు చేసుకుంటున్న పరిణామం.

**-పక్క రాష్ట్రం నుంచి దిగుమతి..**

పక్క రాష్ట్రం ఏపీ నుంచి ప్రధాన మిల్లుల్లో బ్యాగులు మార్పులు చేస్తున్నట్లు తెలుస్తుంది. సరిహద్దు జిల్లాఐన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఈ నకిలీ బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది. ఖమ్మంకు సరిహద్దు పట్టణాలైన భద్రాచలం, మధిర, సత్తుపల్లి, అశ్వరావుపేటకు బ్రాండెడ్ పేర్లతో ఉన్న నకిలీ బియ్యాన్ని దిగుమతి చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. సరిహద్దు పట్టణాల నుంచి కొత్తగూడెం, ఖమ్మం, వైరా, ఇల్లెందు పట్టణాలకు సరఫరా చేస్తున్నారు. పట్టణాలకే పరిమితం కాకుండా మండల కేంద్రాలకు ఈ బియ్యం సరఫరా చేస్తున్నారు. నకిలీ సరఫరాలో ప్రధాన పాత్ర డీలర్లు, ఏజెంట్లే పోషిస్తున్నట్లు తెలుస్తుంది. అంతే కాకుండా బ్రాండ్ బస్తాలను కొనుగోలు చేసి నేరుగా డీలర్లు, ఏజెంట్లు నింపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ అక్రమ వ్యాపారంతో డీలర్లు, ఏజెంట్లు, వ్యాపారులు రూ.లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. సాధారణ మధ్యతరగతి కుటుంబాలు నకిలీ బియ్యాన్ని కొనుగోలు చేసి తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా సరిహద్దుల్లో గట్టి నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అదే విధంగా దుఖాణాల్లో నకిలీపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన అవసరంఎంతైనా ఉంది. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు ప్రత్యేక నిఘాపెట్టి కొరఢా ఝులిపించాల్సిన అవసరం ఆసన్నమైంది.

# పకడ్బందీ పరీక్షల నిర్వహణపై ఫోకస్

**ఖమ్మం, ప్రభాతవార్త**

ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వకుండా పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు ఇంటర్‌మీడియట్ బోర్డ్ అధికారులు, ప్రభుత్వం దృష్టి సారించింది. గత విద్యాసంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షల సమయంలో ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడంతో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టడంతో పాటు విద్యార్థులు నష్టపోయారు. దీంతో ముందస్తుగానే ప్రభుత్వం ఇంటర్‌మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. ఈ నెల 28 నుండి ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి 18 నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభించనున్నారు. ఈ రెండు పరీక్షలు కీలకం కావడంతో ఇప్పటి నుండే ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఎలాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా విద్యార్థులు నష్టపోకుండా వారిలో భయంలో తొలిగేలా సజావుగా పరీక్షలు నిర్వహించేలా చూడాలని అధికారులు ఆదేశించారు.

ఇప్పటికే మూడు దశల్లో ప్రాక్టికల్ పరీక్షలు పూర్తి అయ్యాయి. ఈ నెల 16న ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల ప్రయోగ పరీక్ష పూర్తి అయ్యింది. సోమవారం ఎన్విరాల్‌మెంటల్ విద్య పరీక్షలు నిర్వహించారు. ఈ నెల 28 నుండి థియరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఇప్పటికే అధికారులు ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లు, పేపర్ కస్టోడియన్స్, స్క్వాడ్స్ బృందాల సమావేశాలు నిర్వహించి పరీక్షల నిర్వహణను సీరియస్‌గా తీసుకోవాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాలు సమయాన్ని మొదలుకొని వాటిని పరీక్ష, వాటిని చేరవేయడం, సమాధాన పత్రాలను మూల్యాంకన కేంద్రాలకు తరలించేంత వరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. గతంలో ఆరోపణలను ఎదుర్కొన్న అధికారులకు మాత్రం విధుల్లోకి తీసుకోవద్దని ఆదేశించారు. గతంలో పొరపాట్లకు కారణమైన వారిని పక్కన పెట్టేందుకు నిర్ణయించారు. 2019లో ఇంటర్‌బోర్డు వ్యవహారం వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడంతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. అప్పుడున్న ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల నుండి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి విమర్శలను ఎదుర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు మిన్నంటాయి. గత పరిస్థితులను సమీక్షించిన ప్రభుత్వం, అధికారులు ఈ ఏడాది ఇంటర్‌మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుంది. ప్రైవేటు కళాశాలలపై కూడా ప్రత్యేక దృష్టి సారించింది. హాల్ టిక్కెట్ల జారీ మొదలుకొని ఫలితాలు ప్రకటించేంత వరకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా విద్యార్థులపై ఒత్తిడి పెరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం నుండి ఇంటర్‌మీడియట్ హాల్ టిక్కెట్ల జారీ ప్రక్రియ ప్రారంభం అయ్యింది. ఇంటర్‌బోర్డు వెబ్‌సైట్‌లో అధికారులు, హాల్‌టిక్కెట్లను పొందుపరిచారు. ఇదిలా ఉండగా ప్రైవేటు కళాశాలల యాజమాన్యం హాల్‌టిక్కెట్లను విద్యార్థులకు ఇచ్చే సమయంలో ఇబ్బందులకు గురి చేస్తుంటారు. ఈ క్రమంలో సదరు సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఒత్తిడికి గురిచేయకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముందుగానే హాల్ టిక్కెట్ల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నారు. ఇంటర్ పరీక్షలు అయిపోగానే 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌లు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పరీక్షల నిర్వహణపై దృష్టి సారించారు. ఇంటర్‌మీడియట్ ప్రీఫైనల్ పరీక్షలు కూడా పూర్తి అయ్యాయి. విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో రెగ్యులర్ విద్యార్థులతో పాటు వృత్తిరీత్యా కోర్సుల విద్యార్థులు కూడా పరీక్షలు రాయనున్నారు. ఎక్కడ కూడా పేపర్‌లు లీక్ కాకుండా, అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని, పరీక్షలు పటిష్టంగా నిర్వహించాలని సర్కారు ఆదేశించడంతో అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ విద్యాసంవత్సరం ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి అయ్యింది. సిలబస్‌లు కూడా సకాలంలో పూర్తి గావించారు. అన్ని రకాల పరీక్షలను కళాశాలల్లో నిర్వహించారు. ఈ నేపథ్యంలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఉపాధ్యాయులు భావిస్తున్నారు.

# ఖమ్మం మార్కెట్‌కు పోటెత్తిన ఎర్ర బంగారం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఖమ్మం మార్కెట్‌కు పెద్ద ఎత్తున మిర్చి దిగుమతి కావడంతో దీనిని ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు రైతులను బురిడీ కొట్టించి నాణ్యత పేరుతో ధర తగ్గించి పంటను కొనుగోలు చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమౌతున్నాయి. జెండా పాటకు అత్యధికంగా ధర పలకాల్సి ఉండగా ఇక్కడ కూడా రైతులకు అన్యాయం జరిగిందనే ఆరోపణలు రైతుల నుంచి వ్యక్తం అవుతున్నాయి. మార్కెట్ నియమ నిబంధనలను తుంగలో తొక్కి కొందరు అధికారులు కూడా బ్రోకర్లుగా వ్యవహరిస్తున్న కొందరు వ్యాపారులకు సహాయ సహకారాలు అందిస్తున్నారనే ఆరోపణలు రైతుల నుంచి వ్యక్తం అవుతున్నాయి. మార్కెట్‌కు వరుసగా సెలవు దినాలు రావడంతో సోమవారం పెద్ద ఎత్తున ఎండుమిర్చి ఖమ్మం మార్కెట్‌కు వచ్చింది. రైతులు మిర్చి అమ్మకానికి తెచ్చినట్లు చెప్పారు. సోమవారం సాయంత్రం వరకు 64వేల బస్తాలు కాటా అయ్యి తొలకాలు జరిగినట్లు సెక్రటరీ తెలిపారు. అక్కడక్కడ రైతులు క్వాలిటీ మిర్చికి కూడా వ్యాపారులు తక్కువ ధర ఇస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు.

# చైర్‌పర్సన్‌పై వీగిన అవిశ్వాసం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 19 – ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీపై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. కోరం సభ్యులు ఎవరు రాక కోరం లేక వీగిపోయింది. పదవి దక్కించుకోవాలని చైర్ప ర్సన్‌గా ఒక్క రోజైనాఉంటే చాలు అని ప్రయత్నం చేసిన వారి ఆశలు అడియా శలయ్యాయి. ఇక అవిశ్వాస తీర్మానానికి అవకాశమే లేకుండా పోయింద. గతంలో అవిశ్వాసంపై కొంతమంది సభ్యులతోకలెక్టర్‌ని కలిసి అవిశ్వాస తీర్మానం పెట్టాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో సోమవారం నాడు అవిశ్వాస తీర్మానం కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ముదుంగా 11 గంటలకు కౌన్సిలర్లు టైం అయిన పుటికీ ఎవరు రాకపోవడంతో కోరం లేదని అవిశ్వాస తీర్మానాన్ని మధ్యాహ్నం 1.30 గంటలకు వాయిదా వేశారు. తిరిగి మధ్యాహ్నం 1.30 గంటల నుంచి రెండు గంటల వరకు ఈ అవిశ్వాస తీర్మానానికి కౌన్సిలర్లు గైర్హాజరు కావడంతో ఒకే ఒక కౌన్సిలర్ హాజరుకావడంతో కోరం లేక అవిశ్వాస తీర్మానం వీగిపో యిందని, చైర్‌పర్సన్‌గా కాపు సీతాలక్ష్మీ కొనసాగుతారని ఆర్డీవో ప్రకటించడం జరిగింది. 28 మంది తనకే మద్దతు పలికారని, ప్రజలచే ఎన్నుకోబడనడ ప్రజల మనుషులుగా వారి హృదయాల్లో నిలిచిన కౌన్సిలర్లు ప్రజల శ్రేయస్సు కోసమే పనిచేస్తారని, ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని, ప్రలోభాలకు ఎట్టి పరిస్థి తుల్లోను లొంగకూడదని, మద్దతుగా నిలిచినవారికి చైర్‌పర్సన్ కృతజ్ఞతలు తెలిపారు..

# అగ్ని ప్రమాదానికి గురైన వరిగడ్డి వాము రూ. 25వేలు నష్టం

**- పది రోజుల వ్యవధిలో ముగ్గురు గురు రైతులు భారీ నష్టం- పెట్రోల్ పోసి తగలబెట్టారని రైతు ఆరోపణ**

**-రాత్రి 10గంటలు 10:30మధ్యలోనే ప్రమాదాలు- అగ్ని ప్రమాదంలో వరిగడ్డి దగ్ధం రూ. 25వేలు నష్టం**

*కారేపల్లి,ఫిబ్రవరి 19,, ప్రభాతవార్త :*

సింగరేణి మండలం మాదారం గ్రామంలో ఆదివారం రాత్రి జరిగని అగ్ని ప్రమాదంలో కొల్లి వీరయ్యకు చెందిన వరిగడ్డి వాము అగ్ని ప్రమాదానికి గురి కావడంతో రూ. 25వేలకు పైగా నష్టం వాటిల్లింది. సకాలంలో స్దానికులు అందించడంతో సమీపంలోని వరిగడ్డి వాములకు నిప్పు అంటుకోకుండా రక్షించగలిగారు. బాధ్యత రైతు మాత్రం తెలిపిన సమాచారం ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పంటించినట్లుగా జరిగిన సంఘటన బట్టి తెలుస్తుందన్నారు. తాను 2ట్రాక్టర్ల వరిగడ్డి వామును గేదెల కోసం కొనుగోలు చేసి ఇంటి వద్ద ఉంచినట్లు తెలిపారు. అయితే గత 10రోజుల వ్యవధిలో ముగ్గురు రైతులకు సంబందించి సుమారు రూ. 2లక్ష 50వేలకు పైగా విలువచేసే



వరిగడ్డి వాములు దగ్ధమైయ్యాయి. ఈ నెల 7వ తేదీ రాత్రి 10గంటల సమయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో రూ. లక్షా 25వేలకు పైగా వాటిల్లిన వాటిని సంఘటన మరవక ముందే తిరిగి 14వ తేదీన అదే సమయంలో అప్పారావుకు చెందిన వరిగడ్డి వాము రూ. 80వేలు విలువ చేసేది అగ్ని ప్రమాదానికి ఆహుతి అయింది. బాధిత రైతు మాత్రం పెట్రోల్ పోసి అంటించారని తెలిపారు.

దీంతో ఈ గ్రామంలో అగ్ని ప్రమాదాల సంఘటన మిస్టరీగా మారింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన అప్పారావు వరిగడ్డి వాము అగ్ని ప్రమాదానికి గురి కావడంతో రూ. 80వేలకు పైగా నష్టం వాటిల్లింది. వరుస అగ్ని ప్రమాదాల సంఘటనలను గమనిస్తే బాధిత రైతులు తెలిసిన సమాచారాన్ని పరిశీలిస్తే ఈ అగ్ని ప్రమాదాల కొందరు పెట్రోల్ పోసి తగలబెడుతున్నట్లుగా అనుమానిస్తున్నారు. ఈ వరుస సంఘటనలతో రైతులు తీవ్ర ఆందోలన చెందుతున్నారు. దీనికి సంబంధించి పోలీసులు పూర్తి విచారణ చేసి సంఘటనలకు బాధ్యులైన వ్యక్తులను చట్ట ప్రకారం శిక్షించాలని స్దానిక ప్రజలు కోరుతున్నారు.

## కన్నుల పండుగగా శ్రీఅభయాంజనేయస్వామి

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

*వైరా, ఫిబ్రవరి19,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామంలో శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట ధ్వజస్థంభ ప్రతిష్ట సందర్భంగా భక్తులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్ట మహోత్సవానికి వేలాదిగా భక్తులు తరలిరావడంతో సోమవరం గ్రామం ప్రత్యేక జాతరను తలపించింది. ప్రతిష్ట అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఆలయ



కమిటీ ఆధ్వరనయంలో శాంతి కళ్యాణం నిర్వహించారు. చుట్టుప్రక్కల మండలాలు, గ్రామాల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని స్వామి వారి తీర్ధప్రసాదం స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. స్వస్తిశ్రీ చాంద్రమానేన శోభాకృత నామ సంవత్సర మాఘ శుద్ధ దశమి ఉదయం 10.26 గంటలకు మృగశిర నక్షత్ర యుక్త మేష లగ్నం పుష్కరాంశ సుముహూర్తమున శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవం



ఉష్ణ వాహన శిలా ఆలయ శిఖరం విజయ్ శీతల మహాచక్ర బొడ్రాయి ముత్యాలమ్మ నవగ్రహాలు ప్రతిష్టించారు. ప్రతిష్టలను బ్రహ్మశ్రీ ఇంగువ రాజేశ్వరశర్మ సిద్ధాంతి ఆచరత్వమున బ్రాహ్మణోత్తములచే జరిపించారు. ఆలయ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైరా నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, కౌన్సిలర్‌లు మాదినేని సునీత, బత్తుల గీత, దారెల్లి పవిత్రకుమారి, గద్దె నీరజ, మాజీ



మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ధ్వజస్థంభం వద్ద పసుపు, కుంకుమ నవధాన్యాలతో పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మహ్యా అన్నప్రసాద కార్యక్రమాన్ని శాసనసభ్యులు రాందాస్‌నాయక్ ప్రారంభించారు. ప్రత్యేక కౌంటర్లను కట్ల రంగారావు, శీలం



వెంకటనర్సిరెడ్డి, పొదిలి హరినాధ్, కర్నాటి హనుమంతరావు, ఏదునూరి సీతారాములు, కట్ల సంతోష్ ప్రారంభించారు. మహా అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు చింతనిప్పు మురళీధర్‌రావు, కొల్లి వెంకటేశ్వరరావు, కొల్లి నాగేశ్వరరావు, కొల్లి రమేష్, దొంతబోయిన వెంకటేశ్వర్లు, హరికృష్ణ తదితరులు భక్తులకు ప్రతిష్ట కార్యక్రమం



తిలకించేందుకు ఎల్ఈడి సౌకర్యం ఏర్పాట్లను చేశారు.





## నేరాలు-దారుణాలు

### జామాయిల్ లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్తా



*పాల్వంచ క్రైం, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:*

బంగోల్ నుంచి సారపాక వెళ్తున్న జామాయిల్ కర్రలోడ్ లారీ బోల్తా పడింది. మండలంలోని కేశవాపురం వద్ద ఆదివారం రాత్రి జామాయిల్ లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్తా పడటంతో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వారిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

### చెరుకు ట్రాక్టర్ బోల్తా



*పెనుబల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

వియం. బంజర్ శివారులో చెరుకు లోడ్‌తో వెళుతున్న ట్రాక్టర్ బోల్తా పడింది. వివరాలిలా ఉన్నాయి.. సోమవారం కల్లూరు మండలం పుల్లయ్య బంజర్ నుండి చెరుకు లోడ్‌తో ఏపిలోని తాడ్వాయి చెరుకు ఫ్యాక్టరీకి వెళ్తుండగా వియం. బంజర్ శివారులో ఓ లారీ వేగంగా ట్రాక్టర్‌పైకి దూసు కురావడంతో సైడ్‌కు తప్పించే క్రమంలో అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

### క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

*కామేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కామేపల్లిలో బోడేపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో కామేపల్లి, కారేపల్లి మండలాల స్ధాయిలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఆ ట్రస్ట్ వ్యవస్దాపక అధ్యక్షులు బోడేపూడి రాజా, ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్, షేక్ ఫత్తే మహమ్మద్, పెండకట్ల యాకయ్యదొర, ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్‌లు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు.క్రీడాకారులతో క్రికెట్ ఆడి టోర్నమెంట్‌ను ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ... క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు.క్రీడాకారుల్లో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయన్నారు.క్రీడాకారులు క్రీడారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రగతి పథంలో పయనించాలని పిలుపునిచ్చారు.ఏజెన్సీ గ్రామీణప్రాంతంలో బోడేపూడి ట్రస్ట్ చైర్మన్ బోడేపూడి రాజా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు.క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని నింపేదుంకు పోటీతత్వాన్ని పెంపొందించి రాణింప చేసేందుకు క్రీడాకారుల విజ్ఞప్తి మేరకు టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు బోడేపూడి రాజా స్పష్టం చేవారు.ఈ సందర్భంగా బోడేపూడి రాజా అతిథులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.క్రికెట్ క్రీడాకారులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు రాజాను సత్కరించారు.పండుగ వాతావరణంలో ఆరంభమైన ఈ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో నిర్వాహక వర్గానికి చెందిన సుమన్, భాస్కర్, వాసు, గ్రామ పెద్దలు, భూక్యా శ్రీనునాయక్, మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్‌నాయక్, గండు సాగర్, అజ్మీర మాన్సింగ్, అజ్మీర సుశీల బాయ్, జ్యోతిబాయ్, భూక్యా నాగేంద్రబాబు నాయక్, బోడ మంగ్యాజీనాయక్, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం, అజ్మీర పాపియా, మాజీ సర్పంచ్ అజ్మీర అర్జున్, అజ్మీర రమేష్, అజ్మీర కృష్ణ,తాళ్లూరి జనార్ధన్,దీవెల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.టోర్నమెంట్ సందర్భంగా క్రీడాకారులకు అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో మంద్రు పుల్లయ్య గురుస్వామి సారధ్యంలో వేసవి కాలం దృష్ట్యా చల్లటి మినరల్ వాటర్‌ను పంపిణీచేశారు.దీంతో క్రీడాకారులు మంద్రు పుల్లయ్య గురుస్వామిని అభినందించి వారి సేవలను కొనియాడారు.




# 10వ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి

**-ఉమ్మడి ఖమ్మం జిల్లా**

**శిక్షణ కలెక్టర్ మాయాంక్‌సింగ్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

10వ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు మార్చి 1 నుండి ప్రారంభం అవుతున్నందున గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, గురుకులాల్లో చదివే 10వ తరగతి గిరిజన విద్యార్థిని, విద్యార్థుల పట్ల సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పబ్లిక్ పరీక్షల నాటికి వారిని నిష్ణాతులుగా తయారు చేసి పరీక్షలు బాగా రాసేలా కృషి చేయాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లా శిక్షణ కలెక్టర్ మాయాంక్‌సింగ్ (ఐఏఎస్) అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గిరిజన దర్బార్‌లో ఐఏఎస్ శిక్షణలో భాగంగా గిరిజన దర్బార్‌లో ఆయన పాల్గొని వివిధ సమస్యల గురించి విన్నవించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజ్, యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన అర్జీలు స్వీకరించి, ఐటిడిఏ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత



అధికారులు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. సోమవారం గిరిజన దర్బార్‌కు ఎక్కువ శాతం గిరిజనులు పోడు భూముల పట్టాలు ఆన్‌లైన్ చేయించుట కొరకు స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక వెసులు బాటు కల్పించడం కొరకు, అలాగే భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి బోర్లు, మోటార్లు ఇప్పించుట కొరకు, మారుమూల ప్రాంత గిరిజన గ్రామాలకు వెళ్ళడానికి రోడ్డు సౌకర్యం వంటి తదితర వాటికి అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్‌లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిష్టర్‌లో, ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా తప్పనిసరిగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఆర్సీవో గురుకులం వెంకటేశ్వరరాజు, ఎస్‌వో సురేష్‌బాబు, ఏపీవో పవర్ మునీర్‌పాషా, ఏడీ అగ్రికల్చర్ భాస్కరన్, ఏసీఎంవో రమణయ్య, డీటీఆర్‌వోఎఫ్‌ఆర్ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, కొండరెడ్ల విభాగం అధికారి నరేష్‌కుమార్, జేడీఎం హరికృష్ణ, జీసీసీ సుగుణ, ఏడీఎంహెచ్‌వో ప్రసాద్, ఇంజనీరింగ్ దావీదు, ఎస్‌డీసీ బాలియా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, మణికుమారి, తదితరులు పాల్గొన్నారు.

## యువతలో ఆత్మవిశ్వాసాన్ని క్రీడలు పెంపొందిస్తాయి

**-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




యువతలో ఆత్మవిశ్వాసం, మానసిక ఉల్లాసం, శారీరక ధృడత్వానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. గత కొన్ని రోజులుగా దుమ్ముగూడెం యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న దుమ్ముగూడెం ప్రీమియర్ లీగ్ 2 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఫైనల్ మ్యాచ్ సోమవారం దుమ్ముగూడెం పీహెచ్‌సీ పక్కనే ఉన్న మైదానంలో జరిగింది. బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పాల్గొని విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో దుమ్ముగూడెం, కొంగాల జట్లు తలపడగా దుమ్ముగూడెం లెవెన్, కొంగాల జట్టు విజయం సాధించింది. ప్రథమ విజేతకు డా.తెల్లం వెంకట్రావు ఆర్థిక సహాయంతో రూ.40వేలు క్యాష్ ప్రైజ్‌మనీ షీల్డ్‌ను అందించారు. ద్వితీయ బహుమతిని దుమ్ముగూడెం యూత్ మేనేజ్‌మెంట్ టీం తరుపున కొంగాల జట్టుకు రూ.20వేల క్యాష్ ప్రైజ్ షీల్డ్‌లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సన్మార్గంలో ఇతరులకు ఆదర్శంగా ఉండాలని, రానున్న రోజుల్లో క్రీడాకారుల సౌకర్యాల కోసం తన వంతు కృషి చేస్తానని క్రీడాకారులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, రావులపల్లి రాంప్రసాద్, మట్టా వెంకటేశ్వరరావు, అన్నె సత్యనారాయణమూర్తి, దుమ్ముగూడెం యూత్ నిర్వాహకులు కమిటీ సభ్యులు, పలువురు క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

# మనోహరంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నది జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది గోపాలాకృష్ణమాచార్యులు ,పొడిచేటి



సీతారామాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్మ్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోప వీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి పట్టణ వాస్తవ్యులు ఎం.సుశీల, ఎం.రామఅమృతరావు రూ.1లక్షను విరాళంగా అందజేశారు. అదేవిధంగా చెన్నై శ్రీనివాసపురం కాలనీకు చెందిన వి.కే.రఘునాథన్ రూ.1,00,001లను విరాళంగా దేవస్థాన అధికారులను అందజేశారు. సోమవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు అంతరాలయంలో ప్రత్యేక పూజలు, గోత్రనామార్చనలు చేయగా, దేవస్థాన ఆవరణంలోని అనుబంధ ఆలయంలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.



# మారుమూల ప్రజల సంక్షేమం కోసం సివిక్ యాక్షన్ ప్రోగ్రాం

**-సివిక్‌యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలకు ఆటల పోటీలు**

**-గెలుపొందిన వాలీబాల్ టీంలకు బహుమతి ప్రధానం చేసిన కమాండెంట్ రితీష్‌ఠాకూర్**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) జాతి, శాంతి, భద్రతలు అని పిలవబడే ఒక ఉన్నతదళం శాంతి పరిరక్షణ కార్యక్రమంలో పాల్గొనడం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రెస్క్యూ, రిలీఫ్ కార్యక్రమాలు చేపట్టడం, మారుమూల ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతాలలో నివసిస్తున్న స్థానిక ప్రజల సంక్షేమం కోసం సివిక్‌యాక్షన్ ప్రోగ్రాం ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ ఎస్.హెచ్.రితేష్‌ఠాకూర్ అన్నారు. సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో ఐటిడిఏ భద్రాచలం గిరిజన బాలికల పాఠశాలలో



చదువుతున్న విద్యార్థినిలకు గత రెండు రోజులుగా వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నారు. సోమవారం వాలీబాల్ టోర్నమెంట్‌లో ఫైనల్‌కు చేరిన ఏజీహెచ్‌ఎస్ మంగువాయిబాడువా, ఏజీహెచ్‌ఎస్ కే.రేగుబల్లి 1 జట్ల మధ్య హోరాహోరిగా ఫైనల్ మ్యాచ్ జరిగింది. ముగింపు కార్యక్రమానికి సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ ఎస్.హెచ్.రితీష్‌ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మంగువాయిబాడువా ఆశ్రమ పాఠశాలకు చెందిన బాలికల టీం ఫైనల్‌లో విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో ఏజీహెచ్‌ఎస్ కే.రేగుబల్లి 1 నిలిచింది. గెలుపొందిన రెండు టీంలకు కమాండెంట్ చేతులమీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా టీంలో ఉన్న మెంబర్‌లను షీల్డ్‌లు, సర్టిఫికేట్‌లను అందించారు. అలాగే గెలుపొందిన రెండు టీంలకు నగదు బహుమతిని కూడా అందజేశారు. ఈ యొక్క టోర్నమెంట్‌లో ఐదు టీంలు పాల్గొన్నాయి. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కమాండెంట్ రితీష్‌ఠాకూర్ మాట్లాడుతూ .. ఏజెన్సీ లో ఎంతో ప్రతిభ గల క్రీడాకారులు ఉన్నారని, విద్యతో పాటు క్రీడల్లో రాణించి అంచెలంచెలుగా ఎదగాలని ఆయన అన్నారు. అలాగే సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సివిక్‌యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. భద్రత దళాలు, స్థానిక సమాజం మధ్య ప్రత్యక్ష, పరస్పర చర్యను పెంచడం ద్వారా వారి అంతరాలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుని సివిక్‌యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఎంతో ప్రతిభ గల క్రీడాకారులు బాలికల్లో ఉన్నారని, మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి, జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి, రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఇన్ కమాండ్ ఎస్.హెచ్.కమల్‌వీర్‌యాదవ్, సెకండ్ ఇన్ కమాండ్ శ్రీత .సీ.,అసిస్టెంట్ కమాండెంట్ రేవతిఅర్జునన్, దుమ్ముగూడెం సీఐ గుడ్ల అశోక్, ఎస్సైలు గణేష్, కేశవరావు, పలువురు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, దుమ్ముగూడెం పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ వ్యవస్థలన్నింటిని నాశనం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం: పోతినేని

*బోనకల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ రాజ్యాంగ వ్యవస్థలు అన్నింటిని నాశనం చేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు ఘాటుగా విమర్శించారు. మండల కేంద్రంలోని వీర తెలంగాణ సాయుధ పోరాట అమర వీరుల భవనంలో సిపిఎం మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఈనెల 16న నిర్వహించిన భారత బంద్ విజయవంతంగా జరిగిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్లు పూర్తయిందన్నారు. అయినా రైతాంగ, కార్మిక వర్గ ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. బిజెపి కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని విమర్శించారు. ప్రపంచంలోనే 125 దేశాల్లో ఆకలిలో భారత్ 111వ స్థానంలో ఉందని విమర్శించారు. మానవాభివృద్ధిలో 191 దేశాల్లో భారత దేశం 132వ స్థానంలో ఉందన్నారు. 2023లో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేసిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ వనరులను బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుందని విమర్శించారు. వ్యూహాత్మాక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100శాతం వాటాలను బిజెపి ప్రభుత్వ తెగనమ్ముతుందని విమర్శించారు. కార్పొరేట్లు ఎగొట్టిన రుణాలతో ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఈ విధానాలు ఉద్యోగుల భద్రతతో పాటు దేశ ఆర్థిక స్వాలంబనకు ముప్పు తెస్తున్నాయని విమర్శించారు. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి



స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకు వచ్చి కార్మికులను వీధిన పడేసిందని విమర్శించారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురి చేస్తుందని విమర్శించారు. కనీస వేతనం నెలకు రూ.26,000 నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించడం లేదని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో కొద్ది గొప్ప ఉపాధి దొరుకుతుందంటే అది ఉపాధి హామీ పథకమేనన్నారు. కాని ఆ పథకాన్ని కూడా ఎత్తివేయాలని బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని విమర్శించారు. కూలీలకు జీవనాధారంగా ఉన్న ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో కోత విధిస్తున్నారని విమర్శించారు. ప్రతి వ్యక్తికి రెండు వందల రోజుల పని, రూ.600 రోజువారీ వేతనం ఇవ్వాలని, దేశంలోని అన్ని రాజకీయ పక్షాలు డిమాండ్ చేస్తున్న బిజెపి ప్రభుత్వం మాత్రం అంగీకరించడం లేదన్నారు. 2014లో స్వామి నాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు రైతుల పండించిన పంటలకు మినిమం సపోర్టు ప్రైస్ చెల్లిస్తామని ఇచ్చిన హామీని బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఏసి 2 ప్లస్ 50 శాతం ఉండేలా చట్టబద్దత కల్పించాలని, కేరళ తరహా రుణ విమోచన చట్టం తీసుకు రావాలని, అన్ని బ్యాంకింగ్ సంస్థల నుంచి ఒకేసారి రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ చట్టం ద్వారా విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరణ వెంటనే నిలుపుదల చేయాలని, మూడు రైతు చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకిక వాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్య స్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఏజెండాను ముందుకు తీసుకెళ్తుందని, విధానాలు దేశ ప్రయోజనాలకే అంత్యంత ప్రమాదకరమని, ఆయన హెచ్చరించారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి క్షేత్రస్థాయిలో ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాల నిర్వహించాలని సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తుళ్లూరు రమేష్, గుగులోత్ పంతు, కిలారి సురేష్, జొన్నలగడ్డ సునీత, కూచిపూడి మురళీకృష్ణ, పెద్దప్రోలు కోటేశ్వరరావు, బంధం వెంకట రాజ్యం బండి శ్రీనివాసరావు, కొండ నాగేశ్వరరావు, బొప్పాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

*తుర్కపల్లి,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:*

సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం నుండి సేవాలాల్ మహారాజు జయంతి వేడుక ప్రాంతం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులను ధరించి రాయిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 22వ తేదీన యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో దేవా నాయకుల మర్రి తండా వద్ద జరిగే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో బంజారా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈసారి సేవాలాల్ జయంతి కోసం ఆలేరు నియోజకవర్గానికి రూ.96వేల నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవం అని అన్నారు. బంజారాలకు హిందూ ధర్మ గొప్పతనాన్ని తెలియజేశారని గత ప్రభుత్వం బంజారాల కోసం సెలవు ప్రకటించలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల తరపున ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతి పురస్కరించుకొని ఆప్షనల్ సెలవు దినాన్ని ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మన జిల్లాలో కూడా బంజారా భవనంతో పాటు బంజారా మందిరాన్ని నిర్మించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, తహసిల్దార్ దేశ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ


*వలిగొండ,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:*

స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిదులుగా, అధికారుల అవతారమెత్తి విధులు నిర్వహించడం జరిగింది. సోమవారం వర్కట్‌పల్లి ఉన్నత ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు హాస్ హమ్మద్ మాట్లాడుతూ.. స్వపరిపాలన దినోత్సవం జరుపుకోవడం వలన విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని, విద్యార్థులు భవిషత్‌లో ఏ రంగాన్ని ఎన్నుకోవాలో గ్రహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వర్, శ్రీనివాసులు, స్వప్న, కిష్టయ్య, గీతారెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

## యాదాద్రి మేడారం చల్లూరు తల్లులను దర్శించుకున్న ప్రముఖులు

*రాజాపేట,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:*

యాదాద్రి మేడారం చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతర అమ్మవార్లను సోమవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. గోశాల ఇన్చార్జి అగర్వాల్, యాదగిరిగుట్ట రూరల్ సీఐ వేణుగోపాల్, రాజాపేట ఎస్సై సుధాకర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్లు చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, గొల్లపల్లి రామ్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్‌కుమార్, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం మండల అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, పెల్ల నర్సింలు, జర్నలిస్టులు పాల్గొన్నారు.




## ఇంటిగ్రేటెడ్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌లో ఇన్స్పెక్షన్



*బోనకల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

బోనకల్‌లోని ఇంటిగ్రేటెడ్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌లో సోమవారం తహసీల్దార్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. సోమవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎగ్జామ్ షెడ్యూల్ దృష్ట్యా విద్యార్థుల స్టడీ, ప్రిపరేషన్‌పై



ఇన్స్‌పెక్షన్ చేయాలని ఆదేశించారు. ఆ ఆదేశాల మేరకు ఎస్ఎస్‌సి, ఇంటర్ మీడియట్ విద్యార్థులు ఎలా చదువుతున్నారు. స్టడీ అవర్స్‌లో ప్రిపరేషన్ ఎలా జరుగుతుందని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఇంట్రారాక్షన్, ఎగ్జామ్ పాయింట్ ఆఫ్ వ్యూలో ఏవిధంగా ప్రిపేర్ కావాలి, తగు సూచనలు, ఆరోగ్య విషయంలో ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆహారం, మెనూ, సౌకార్యలు ఎలా ఉన్నాయో పరిశీలించారు. ప్రిన్సిపాల్, స్టడి అవర్సు టీచర్లు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి దేవస్థాన ప్రథమ ముఖ ద్వారా నిర్మాణానికి భారీ విరాళం



*చర్ల, ప్రభాతవార్త :*

చర్లలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి దేవస్థాన ప్రథమ ముఖ ద్వారా నిర్మాణం కోసం రూ.1,51,116లను యనగంటి చంద్రశేఖర్, ఉమా దంపతులు సోమవారం వారి తల్లిదండ్రలుఋ యనగంటి వెంకట ఉమామహేశ్వరరావు, కాంతమ్మ, అక్క వెంకట వనజల జ్ఞాపకార్థంగా దేవస్థానం అర్చకులు, నిర్వహకుడు యల్లమందల శ్రావణ్‌కుమార్, జగదీష్‌లకు అందజేశారు. సోమవారం ముఖ ద్వారా నిర్మాణ శంకుస్థాపన జరిగిన కార్యక్రమం సందర్భంగా ఈ విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యలమందల శివప్రతాప్, శ్రావణ్‌కుమార్, వీరభద్రస్వామి (చిట్టి), చక్రవర్తి, ప్రవీణ్‌కుమార్, ముకేష్, రోహిత్, భద్రయ్య, రామకృష్ణ, శాంతి కిరణ్, నిరంజన్, మద్ది భాస్కర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, కూచిపూడి సత్యనారాయణ, నర్రా వెంకటేశ్వరావు, ఆళ్ళ నాగరాజు, దొడ్డి ఆదినారాయణ, పేకెటి సుబ్బారావు కంద్రపు వెంకట్‌రెడ్డి, దినసరపు కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

## ఓటర్ టర్నౌట్ పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి

### - వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్





కొత్తగూడెం, ఫిబ్రవరి 19 - (ప్రభాతవార్త): ఓటరు టర్నౌట్ పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వీప్



కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు లాంటి పలు అంశాలపై ఆయన సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, అదనపు కలెక్టర్ రాంబాబు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ... ఓటరు నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకొని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరినీ ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ ఓటరు జాబితా రూపొందించామని, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా నూతనంగా నమోదైన ఓటర్ల జాబితా వివరాలను మరోసారి ధృవీకరించుకోవాలని ఆయన సూచించారు. పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని, ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటికప్పుడు స్థానిక రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా ఓటుహక్కు వినియోగించుకునే విధంగా వినూత్న రీతిలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాచలం ఆర్డీవో మంగీలాల్, ఇల్లెందు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ దారా ప్రసాద్, ఎలక్షన్ సిబ్బంది నవీన్, ఇల్లెందు, భద్రాచలం, కొత్తగూడెం తహసీల్దార్లు పాల్గొన్నారు.

## రాజేష్ నాయక్‌పై పెట్టిన అక్రమ కేసులు తొలగించాలి

### - డీఎంహెచ్‌వో అక్రమ డిప్యుటేషన్ రద్దు చేయాలి
### - ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి





కొత్తగూడెం, ఫిబ్రవరి 19 - (ప్రభాతవార్త): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జేవీఎల్ శిరీష అక్రమాలపై విచారణ జరిపించి ఆమె డిప్యూటేషన్ రద్దు చేయాలని, అవినీతి అధికారిపై పోరాటం చేసిన ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్‌పై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. గతంలో డీఎంహెచ్‌వో భద్రాచలం అడిషనల్ డీఎంహెచ్‌వోగా పనిచేసిన డాక్టర్ దయానందస్వామిని అక్రమంగాతొలగించి అడిషనల్ డీఎంహెచ్‌వోగా పదవిని పొందిన డాక్టర్ శిరీష పలు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. ఉన్నత సామాజిక వర్గానికి చెందిన ఆమె అప్పటి హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు సహకారంతో భారీ స్థాయిలో ముడుపులు తీసుకొని సీనియర్ అధికారి డాక్టర్ భాస్కర్‌ను అకారణంగా, అన్యాయంగా తొలగించి ఆమె డీఎంహెచ్‌వోగా నియామకం పొందారని తీవ్రంగా విమర్శించారు. అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలని పోరాటం చేస్తున్న రాజేష్ నాయక్‌పై పెట్టిన కేసులు ఎతివేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు శ్రీనివాస్ మాదిగ, తాండ్ర వెంకటేశ్వర్లు, కురుమల్ల శంకర్, ఎర్ర కామేషన్, వాసం రామకృష్ణ దొర, ఇర్పా ప్రకాష్ దొర, కొమరం బుచ్చయ్య దొర, భద్రు నాయక్, పంతులు నాయక్, బొర్రా సురేష్, మెట్టల సైదుబాబు, ఫలజ్ బక్షి, మోహన్, కృష్ణ, దశరథ్, కుశాల్, కుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 25నుంచి బీజేపీ విజయసంకల్ప యాత్ర

### - బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్



కొత్తగూడెం, ఫిబ్రవరి 19 - (ప్రభాతవార్త): మూడోసారి కేంద్రంలో అధికారమే లక్ష్యంగా భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి విజయసంకల్ప యాత్రను నిర్వహిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన అమట్లాడారు. ప్రధాని మోడీ గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో టీఆర్ఎస్, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అది నిరుపయోగం అయిపోతుందని, వాళ్లు గెలిచాక పార్టీలు మారటమే తప్ప ప్రజలకు ఉపయోగం లేదని అన్నారు. ఈ విషయాన్ని తెలంగాణ వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ మోడీని మూడోసారి ప్రధానిగా ఆశీర్వదించాలని, యాత్రల ద్వారా ప్రజలను కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయుడు నాగేశ్వరరావు, చింతలచెర్వు శ్రీనివాసరావు, భుక్యా రాజేష్ నాయక్, కొమ్ము వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యావసరాలు పంపిణీ



లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 19 - (ప్రభాతవార్త): మండలంలోని హమాలీ కాలనీలో ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తూ ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించిన కారింగుల రాజు ముదిరాజ్ కుటుంబానికి ఆదివారం శ్రీరాముల రాయమల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక సభ్యుడు శ్రీరాములు విశ్వనాథ్ మాట్లాడుతూ... గుండెపోటుతో మృతి చెందిన రాజుకు ఇదనదరు కుమార్తెలు ఉన్నారని, వారికి చదువుకు అవసరమైన ఖర్చులను తామే భరిస్తామని, అలాగే వారికి ఏ విధమైన అవసరం ఉన్నా ట్రస్టును సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, స్వప్న, పిట్టల సంపత్, పులిగుజా సంపత్, పిట్టల శివ పాల్గొన్నారు.




## తొమ్మిదో తరగతి వారికి సన్నద్ధత తరగతులు



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 19 - (ప్రభాతవార్త): మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. అదే రీతిలో ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులను వచ్చే ఏడాది పదో తరగతికి సిద్ధం చేసేందుకు 9వ తరగతి విద్యార్థులకు సైతం ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు మానసికంగా సిద్ధం చేసునతన్నారు. పదో తరగతి సిలబస్‌పై అవగాహన కల్పిస్తూ ప్రాథమిక అంశాలను బోధిస్తున్నారు.

## సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 19 - (ప్రభాతవార్త): 2023 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ సంక్షేమశాఖ ద్వారా విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించే మైనార్టీ విద్యార్థులకు (ముస్లీం, క్రిస్టియన్, సిక్కులు, జైనులు, బౌద్దులు, పార్సీలు) ముఖ్యమంత్రి విదేశీ విద్యా పతకం (సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం) కింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టు గ్రాడ్యుయేట్, డాక్టరల్ కోర్సులలో విదేశీ యూనివరిసటీల్లో అడ్మీషన్ పొంది ఉండాలని, ఈ పథకం ద్వారా లబ్ధి పొంది విద్యార్థులు (1.8.2023 నుంచి 31.12.2023) వరకు విదేశీ యూనివర్సిటీల్లో అడ్మీషన్లు పొంది ఉండాలని చెప్పారు. అన్ని ధృవపత్రాలతో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, ఈ నెల 20 నుంచి వచ్చేనెల 20వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. ఈ పథకం ద్వారా ఎంపికైన విద్యార్థులకు రూ.20 లక్షలు, విమాన ప్రయాణ ఖర్చులు రూ.60 వేలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

## గద్దెల వద్ద సింగరేణి తరపున ఏర్పాట్లు



కొత్తగూడెం, ఫిబ్రవరి 19 - (ప్రభాతవార్త): కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్, గౌతంపూర్ ఏరియాలో ఉన్న సమ్మక్క సారక్క గద్దెల వద్ద సింగరేణి సంస్థ ద్వారా ఏరియా వర్క్‌షాప్ నుంచి లైటింగ్, ఎలక్ట్రికల్ వర్క్స్ ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నారు. జాతరకు సహకరించిన అధికారులకు, సిబ్బందికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ రజాక్, గోపు కుమారస్వామి, ఎం.రామచంద్రరావు, రవీందర్, బిక్షపతి, గట్టయ్య, సమ్మయ్య, కుమార్, సత్యనారాయణ, బాలాజీ, వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

# శివాలయ ప్రతిష్టపై భక్తుల మధ్య భిన్నాభిప్రాయాలు

పాల్వంచ అర్బన్, - (ప్రభాతవార్త): మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయ ప్రాంగణ సమీపంలో నిర్మిస్తున్న శివాలయం ప్రతిష్ట తేదీ విషయంలో కేశవాపురం - జగన్నాథపురం గ్రామాల భక్తుల మధ్య భిన్నాభిప్రాయం నెలకొంది. మేడారం జాతరకు వెళ్లి వచ్చిన భక్తులు తిరుగువారం చేసుకునేది ఉన్నందున శివాలయం ప్రతిష్ఠకు రెండు గ్రామాల మధ్య నిష్టగా ఉండాలని ఉద్దేశంతోనే వాయిదా వేయాలని కోరుతున్న గ్రామస్తులు ఆలయ నిర్మాణానికి దాతగా ముందుకు వచ్చిన వ్యక్తి ఒక్క పైసా చెల్లించకుండా ముఖం చాటు వేయడంతో



ఇతరత్రా మార్గాలతో నిర్మితమైన శివాలయానికి పైసా కూడా ఇవ్వని దాత పేరు శిలాఫలకంపై ఎలా పెడతారని శివాలయం నిర్మాణానికి దానం చేసిన దాతల పేర్లు లేకుండా ఎవరో స్వలాభం



కోసం ఇలా చేస్తున్నారని దేవాలయ ఈవో రజనికుమారి , పెద్దమ్మల్లి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ మహిపతి రామలింగం ముందు ఇరు గ్రామాల భక్తులు ఆందోళన చేశారు.

## ఎంపీ వద్దిరాజును కలిసిన బీఆర్ఎస్ నాయకులు



కొత్తగూడెం, ఫిబ్రవరి 19 - (ప్రభాతవార్త): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పదవీకాలం ముగియనుండటంతో మరలా తిరిగి కేసీఆర్ సారధ్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా నామినేషన్ వేసి రెండవసారి రాజ్యసభకు ఎన్నిక కానుండటంతో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పటేల్, చింతా నాగరాజు, యడవల్లి నవీన్, భూక్యా చందు నాయక్, గోవాడ రవిలు పాల్గొన్నారు.

## పట్టణంలో ఛత్రపతి శివాజీ శోభాయాత్ర





కొత్తగూడెం, ఫిబ్రవరి 19 - (ప్రభాతవార్త): ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ ఆధ్వర్యంలో శోభాయాత్ర



నిర్వహించారు. కొత్తగూడెం పాత డిపో సెంటర్ నుంచి సోమవారం రాత్రి ప్రారంభమైన ఈ శోభాయాత్ర గణేష్ టెంపుల్ సెంటర్ ఎంజీరోడ్ మీదుగా రైతుబజార్, సూపర్‌బజార్, రైల్వే అండర్‌బ్రిడ్జి నుంచి బస్టాండ్ సెంటర్, పోస్టాఫీస్ సెంటర్ వరకు శోభాయాత్ర జరిగింది. బీజేపీ, విశ్వహిందూ పరిషత్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈశోభాయాత్ర జరిగింది.

## బాధ్యతలు చేపట్టిన జిల్లా అధికారులు



కొత్తగూడెం, ఫిబ్రవరి 19 - (ప్రభాతవార్త): ఇటీవల జరిగిన అధికారుల బదిలీల్లో భాగంగా సోమవారం జిల్లా అధికారులు తమ తమ విధుల్లో చేరారు. జిల్లా వ్యవసాయ అధికారిగా



వి.బాబురావు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్‌గా తిరుపతయ్యలు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రియాంక ఆలను ఐడీవోసీలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## బాధ్యతలు చేపట్టిన ఎంవీఐలు

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 19 - (ప్రభాతవార్త): జిల్లా రవాణాశాఖలో పనిచేస్తున్న నలుగురు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ)లు, ఇద్దరు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌లు సోమవారం విధుల్లో చేరారు. వివిధ ప్రాంతాల్లోని ఎంవీఐలు, అసిస్టెంట్ ఎంవీఐలను బదిలీ చేస్తూ శనివారం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు ఉత్తర్వులను జారీ చేశారు. అందులో భాగంగా జగిత్యాల నుంచి బదిలీపై భద్రాద్రి కొత్తగూడెం ఎంవీఐగా వెలసరి వెంకటరమణ కొత్తగూడెంలోని రవాణా శాఖ కార్యాలయంలో విధుల్లో చేరారు. సత్తుపల్లి నుంచి సంగం వెంకటపుల్లయ్య ఎంవీఐగా అశ్వారావుపేట చెక్‌పోస్టుకు బదిలీ అయ్యారు. సిద్దిపేట చెక్‌పోస్టు నుంచి బదిలీపై వచ్చిన ఎంవీఐ టి.జానర్ధన్‌రెడ్డి అశ్వారావుపేట చెక్‌పోస్టుకు విధుల్లో చేరారు. కొమరంభీం ఆసీఫాబాద్‌లో ఎంవీఐగా విధులు నిర్వహిస్తున్న కిషన్‌రావు భద్రాచలంకు బదిలీలో భాగంగా చేరారు. అదే విధంగా ఇద్దరు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌లు జేవన్ శ్రీనివాసరావు, కామారెడ్డి చెక్‌పోస్టు నుంచి అశ్వారావుపేట చెక్‌పోస్టుకు, పెద్దపల్లిలో విధులు నిర్వహిస్తున్న ఉమర్ ఫారూక్‌ను పాల్వంచకు బదిలీ కాగా విధుల్లో చేరారు.






## నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులను కలిసిన కొత్వాల



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 19 - (ప్రభాతవార్త): ఇటీవల బదిలీపై వచ్చి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పలువురు అధికారులను డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మార్యద పూర్వకంగా కలిశారు. జిల్లాసహకార అధికారి సయ్యద్



ఖుర్షీద్‌నుకలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. శాలువకప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రర్‌లు నల్లబోతుల సుబ్బారావు, బి.రాజు, సీఈవో లక్ష్మీనారాయణ, డైరెక్టర్ చౌగాని పాపారావులు పాల్గొన్నారు. అదే విధంగా పాల్వంచ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన జి.వివేక్‌ను ఆయన కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, చౌగాని పాపారావు, నాయకులు కందుకూరి రాము, పైడిపల్లి మనోహర్, దారా చిరంజీవి, ఉండేటి శాంతివర్ధన్, శెట్టిపల్లి తిరుపతయ్యరెడ్డిలు పాల్గొన్నారు.

## వైన్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తనిఖీలు



పాల్వంచ, ఫిబ్రవరి 19 - (ప్రభాతవార్త): పాల్వంచలో అధిక ధరలకు మద్యం విక్రయాలు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాద్ స్టేట్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్వంచలోని పలు వైన్ షాపులపై దాడులు నిర్వహించారు. నటరాజ్ సెంటర్‌లోని వెంకటేశ్వర వైన్‌షాప్‌లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని, రూ.5 లక్షలు జరిమానా విధించారు. కరకవాగులోని ఓ బెల్టు షాపు నిర్వాహకుడికి రూ.20 వేలు జరిమానా విధించారు.

## ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

తుర్కపల్లి,ఫిబ్రవరి19, (ప్రభాతవార్త): మండలం చిన్న లక్ష్మాపూర్ గ్రామంలో శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బీర్ల ఐలయ్యకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. గ్రామంలో ఆధ్యాత్మిక భావం పెంపొందించుకోవాలని, చిన్న లక్ష్మాపూర్ గ్రామ ప్రజలు, తెలంగాణ ప్రజలందరూ, సుఖ సంతోషాలతో ఉండాలని శివయ్యని కోరుకున్నారు.

# గద్దెలపై కొలువుదీరనున్న వనదేవతలు

- సమ్మక్క సారలమ్మ జాతరకు ముమ్మర ఏర్పాట్లు
- నిలువెత్తు బంగారం సమర్పించనున్న భక్తులు
- మినీ మేడారం జాతరకు సర్వం సిద్ధం

కొత్తగూడెం, ఫిబ్రవరి 19 – ప్రభాతవార్త:

మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లి జాతర బుధవారం నుంచి మొదలు కానుండటంతో జిల్లా వ్యాప్తంగా గద్దెలపై అమ్మవార్లను కొలువుదీర్చేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. మినీ మేడారాన్ని తలపించే విధంగా వందల సంఖ్యలో భక్తులు తరలి వచ్చి గద్దెలపైకి చేరిన అమ్మవార్లను దర్శించుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. గిరిజన సంప్రదాయాల ప్రకారం వనం నుంచి అమ్మవార్లను గద్దెలపైకి తీసుకొచ్చేందుకు గణాచారులు, గిరిజన పూజారులు, శివసత్తుల నడుమ అమ్మవార్లను సంప్రదాయ బద్ధంగా తీసుకురానున్నారు. సమ్మక్క సారలమ్మ తల్లులను కొలిచేందుకు భక్తులు సన్నద్ధమవుతున్నారు. తాము కోరిన కోర్కెలు నెరవేర్చిన తల్లులకు మొక్కులు చెల్లించుకునేందుకు ఇప్పటి నుంచే తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంతో వైభవంగా ఈ ఏడాది జాతరను నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు, సౌకర్యాలను కమిటీ సభ్యులు కల్పిస్తున్నారు. సింగరేణి కార్మిక ప్రాంతంతో పాటు రామవరం, కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, సుజాతనగర్, జూలూరుపాడు, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల్లో గద్దెల వద్ద శుభ్రం చేస్తున్నారు. చెత్తాచెదారాన్ని తొలగించి భక్తులు బస చేసేందుకు, తగిన వసతులు, తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామాటాకీస్‌లో, లక్ష్మీదేవిపల్లి మండలంలోని లక్ష్మీదేవిపల్లి, లోతువాగు, గట్టుమల్ల, చుంచుపల్లి మండలం లోని రుద్రంపూర్ ఎర్రగడ్డలో, సుజాతనగర్ మండలంలోని గరీబ్‌పేటలో, పాల్వంచ మండలంతో పాటు జిల్లాలోని ఇల్లెందు, అశ్వారావుపేట, భద్రాచలం, పినపాకనియోజకవర్గాల్లో స్థానికంగా ఉండే గద్దెల వద్ద అమ్మవార్లను కొలువుదీర్చేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.



నిలువెత్తు బంగారం సమర్పించనున్న భక్తులు

రెండేళ్లకొకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తుండటంతో భక్తులు బంగారం (బెల్లం) మొక్కుల్లో బిజీ అయిపోయారు. మేడారం సేమ్మక్క సారక్క మహాజాతర ఈ నెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జరగనుంది. ఈ నేపథ్యంలో భక్తులు ఇళ్లల్లో సమ్మక్క సారలమ్మను మొక్కులు చెల్లించుకుంటున్నారు. కోరుకున్న కోర్కెలు నెరవేరనచడం కోసం, తమ కోర్కెలు తీరిన వారు తల్లులకు అత్యంత ఇష్టమైన బంగారం (బెల్లం)తో నిలువెత్తు తూకం వేయించుకుంటున్నారు. ఇలా కొనుగోలు చేసిన బంగారాన్ని ఇళ్లల్లో కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేస్తారు. అమ్మవార్లకు చీరా సారె సమర్పిస్తారు. ఇలా నిలువెత్తు బంగారంలో కొంత భాగాన్ని ఇంట్లో ఉంచి పావు వంతు బంగారాన్ని గద్దెల వద్దకు తీసుకెళ్లి అమ్మవార్లకు సమర్పించడం ఆనవాయితీ. ఆ తర్వాత ఆ బంగారాన్ని తమ బంధువులు, చుట్టుపక్కల వారు, కుటుంబ సభ్యు లకు ప్రసాదంగా సమర్పిస్తారు. తమ పిల్లలు, తల్లిదండ్రులు, భార్యాభర్తలు ఇలా ఎవరి పేరున మొక్కుకుంటే వారి ఎత్తు బంగారం తీసుకొని అమ్మవార్లకు సమర్పిస్తుంటారు. వనదేవతలకు ఎంతో ఇష్టమైన ఈ బంగారం కోసం షాపుల వద్ద భక్తులు బారులు తీరుతున్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే

- ఆస్పత్రి నిర్వహణ నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి
- మెరుగైన సేవలందించి ప్రభుత్వ వైద్యంపై నమ్మకాన్ని కలిగించండి

కొత్తగూడెం, ఫిబ్రవరి 19 – ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆస్పత్రిని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను, డయాలసిస్ సెంటర్‌ను సందర్శించి రోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలు, బాత్రూములు, మరుగు దొడ్ల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వార్డుల్లో, ఆస్పత్రి ఆవరణలో విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు, రోగుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తొమ్మిది వందల మందికి పైగా ఇన్ పేషెంట్లుగా ఆస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్నారని, వీరికి సరైన సౌకర్యాలు అందించడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. పేద, మధ్య తరగతి వర్గాలే ప్రభుత్వ వైద్యశాలలను సందర్శిస్తారని, ఇలాంటి వారికి మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వ వైద్యంపై నమ్మకాన్ని కలిగించాల్సిన



బాధ్యత వైద్యాధికారులపై ఉందన్నారు. అంబు లెన్స్ సౌకర్యంతో పాటు మరో ఐదు డయాలసిస్‌యంత్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, ఈ అంశంపై వైద్యశాఖ మంత్రిని, రాష్ట్ర స్థాయి అధికారులు సంప్రదించి వాటి ఏర్పాటు కోసం కృషి చేస్తానని అన్నారు. కొద్ది రోజుల్లో మరోసారి ఆస్పత్రిని సందర్శిస్తానని, అప్పటిలోగా లోటుపాట్లు సరి చేయాల ని, లేని పక్షంలో తగు చర్యలకు సిఫార్సు చేయా ల్సి వస్తుందని హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, ప్రసూతి సూపరి ంటెండెంట్ లక్ష్మ ణ్‌రావు, డీసీఎంఎస్ రవిబాబు, డీఎం అండ్ హెచ్‌వో శిరీష, ఆర్ఎంవో పుష్పలత, స్థానికులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ఫహీం, గద్దం ప్రభాకర్ పాల్గొన్నారు.

## అన్నదాత కళ్లల్లో కన్నీళ్లే

(మొదటి పేజీ తరువాయి..)

నిరుత్సాహ స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. రబీ సీజన్‌లో నియోజకవర్గంలో ఎక్కువగా చింతకాని, బోనకల్ మండలాలకు చెందిన రైతులు వందల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశారు. ఆ పంట ప్రస్తుతం కంకివేసే దశలో ఉంది. కానీ పొలాలకు నీళ్ల లేవు. కంకిగింజ పోసుకునే సమయంలో నీళ్ల లేకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోనకల్, చింతకాని మండలాలకు సంబంధించిన రైతులు ఎక్కువగా బీబీసి కెనాల్ మీదనే ఆధారపడి పంటలు సాగు చేస్తారు. దీనిలో భాగంగా ఈ రబీ సీజన్‌లో కూడా మొక్కజొన్న పంటను అత్యధికంగా సాగు చేశారు. ఎన్ఎస్పి కెనాల్ ద్వారా సాగర్ జలాలు వస్తాయని నమ్మకంతో రబీ సీజన్‌లో పెద్ద మొత్తంలో మొక్కజొన్న పంటను సాగు చేశారు. కాని వేసిన దగ్గర నుంచి నేటి వరకు సాగర్ జలాలు రాకపోవడంతో బోర్లు బావుల మీదనే ఆధారపడి పడి ఇప్పటి వరకు నెట్టుకొచ్చారు. కాని రోజు రోజుకు పెరుగుతున్న ఎండల వలన భూగర్భ జలాలు పూర్తిస్థాయిలో అడుగంటి పోవడంతో బోర్లుబావుల్లో నీళ్ల కూడా అడుగంటి పోయి ఎండి పోయిన పరిస్థితుల నెలకొన్నాయి. ఎటు చూసినా నీళ్ల లేవు. పంటను చూస్తే కడుపు తరుక్కుపోతుందని, లక్షల్లో పెట్టుబడులు పెట్టి ఏమి చేయలేని స్థితిలో రైతన్నలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. జిల్లాలో ఎక్కువ శాతం మొక్కజొన్న పంటను మధిర నియోజకవర్గమైన బోనకల్, చింతకాని కొంతమేరకు ముదిగొండ మండలంలోని రైతులు మొక్కజొన్న సాగు చేస్తారు. ఈ నియోజకవర్గానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న క్రమంలో రైతన్నలపై జాలి చూపించి వారి ఘోస వినాలని వెంటనే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సాగర్ జలాలు విడుదల చేయాలని ఆయా మండలాలకు చెందిన రైతన్నలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**సాగర్ జలాలు విడుదల చేయాలి**
**కొమ్మినేని నాగేశ్వరరావు**
**బోనకల్ రైతు సంఘం మండల కార్యదర్శి**

మొక్కజొన్న పంట చేతికొచ్చే దశలో ఉన్నాయని, నీళ్ల లేక ఎండిపోతున్న పరిస్థితి దాపురించిందని, వెంటనే సంబంధిత ఎన్ఎస్పి అధికారులు ప్రభుత్వం స్పందించాలని సాగర్ జలాలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

**రైతన్నలను ఆదుకోవాలి**
**తోటకూరి వెంకట నర్సయ్య**
**చింతకాని మండల రైతు సంఘం నాయకులు**

ఎంతో ప్రయాసంతో లక్షల్లో పెట్టుబడి పెట్టి మొక్కజొన్న పంట సాగు చేసుకున్నారని, అటువంటి పంట కళ్లముందే ఎండిపోతుంటే ఏమి చేయలేని నిరుత్సాహ స్థితిలో రైతన్నలు మగ్గిపోతున్నారని వెంటనే రైతులను ఆదుకుని సాగర్ జలాలు విడుదల చేసి పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

**లక్షల్లో పెట్టుబడులు పెట్టాం**
**కూరపాటి వెంకటి, రామాపురం, రైతు**

నేను ఈ రబీ సీజన్‌లో 10 ఎకరాల వరకు మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నాను. ఒక్కో ఎకరానికి లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టామని, అలా పది ఎకరాలకు 10 లక్షల వరకు మొక్కజొనన పంటకు పెట్టుబడులు పెట్టామని, పంట చేతికొచ్చే దశలో నీళ్ల లేక ఎండిపోతున్నాయని, తమలాంటి నిరుపేద రైతన్నలను ఆదుకోవాలని ఆయన కోరారు.

**ప్రభుత్వం స్పందించకుంటే ఆత్మహత్యలే శరణ్యం**
**ఆలస్యం రవి, నాగులవంచ**

ఎండిపోతున్న మొక్కజొన్న రైతులను ఆదుకొని సాగర్ జలాలు విడుదల చేసి పంటలను కాపాడి రైతన్నల జీవితంలో వెలుగులు నింపాలని అలా కాకుంటే ఆత్మహత్యలే శరణ్యమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.



## మణుగూరు ఏరియాలో క్వార్టర్స్ కౌన్సిలింగ్

-70 మంది ఉద్యోగులకు క్వార్టర్స్ కేటాయించిన అధికారులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19 :

సింగరేణి సంస్థ మణు గూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు సోమవారం హౌజ్ అలాట్ మెంట్ కమిటీ ఆధ్వర్యంలో క్వార్టర్స్ అలాట్‌మెంట్ ప్రక్రియ నిర్వహించారు. కంపెనీ నిబంధనల మేరకు అర్హత, సీనియారిటీ కలిగిన ఉద్యోగులకు కంపెనీ క్వార్టర్స్ ఈ జనరల్ కౌన్సిలింగ్‌కు ఏరియాలో పని చేస్తున్న 70 మంది ఉద్యోగులకు క్వార్టర్స్ కేటాయించినట్లు ఏరియా అధికారులు తెలిపారు. స్పెషల్-డి, టి-2, డి టైప్ క్వార్టర్స్ కొరకు 158 మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకోగా 70 మందికి క్వార్టర్స్ అధికారికంగా జనరల్ కౌన్సిలింగ్‌లో కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు వెంగళరావు, డి.వెంకటేశ్వర్లు, సింగు శ్రీనివాస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు తుది జాబితా విడుదల

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

ఖమ్మం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :



భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఓటరు జాబితా సవరణ కార్యక్రమం 2024లో భాగంగా తుది ఓటరు జాబితా రూపొందించి విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్‌తో ఓటరు జాబితా, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, స్వీప్ ఓటింగ్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఓటరు జాబితా సవరణ కార్యక్రమం 2024లో భాగంగా ఫారం 6,7,8ల ద్వారా అందిన దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి, సమగ్ర విచారణ జరిపి, పరిష్కరించి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసి తుది ఓటర్ల జాబితాను ప్రకటించడం జరిగిందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి వారం సమావేశాలు నిర్వహించి వారి సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకొని, మృతి చెందిన వారి వివరాలు జాబితాను తొలగించేందుకు నోటీసులు జారీ చేసి విచారణ అనంతరం తొలగించడం జరిగిందని, 18సంవత్సరాల వయస్సు కలిగిన నూతన ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరించి పూర్తిగా పరిశీలించి జాబితాలో నమోదుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, సర్వీస్ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఓటరు టర్న్ అవుట్ పెరిగే విధంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, ఓటరు నమోదుకు జనవరి 1,2024 ప్రామాణికంగా తీసుకొని 18సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో ఓటు కల్పిస్తూ జాబితా రూపొందించడం జరిగిందని, శాసనసభ సెగ్మెంట్ల వారీగా నూతనంగా నమోదైన ఓటర్ల జాబితా వివరాలను మరోసారి ధృవీకరించుకోవాలని తెలిపారు. ఎన్నికల సంబంధిత అంశాలపై స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ... ఎస్ఎస్ఆర్ 2024లో భాగంగా నూతన ఓటరు నమోదు, పేరు, చిరునామా, మార్పులు, మరణించిన వారి వివరాలు తొలగింపుపై భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి చర్యలు తీసుకొని సమగ్రమైన జాబితా రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు బి సత్యప్రసాద్, డి మధుసూదన్ నాయక్, ఖమ్మం, కల్లూరు ఆర్డీవోలు జి గణేష్, అశోకచక్రవర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్లు కె శ్రీరామ్, మదన్‌గోపాల్, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాంబాబు, ఖమ్మం అర్బన్ తహశీల్దార్లు స్వామి పాల్గొన్నారు.




# ప్రజా పాలన దరఖాస్తులకు వెంటనే పరిష్కారం చూపాలి





## ప్రజా పాలన దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష

**ఖమ్మం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ః**

ప్రజాపాలన ధరఖాస్తులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వెనువెంటనే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో శాఖల వారీగా అందిన ధరఖాస్తులపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏ శాఖలో ఎన్ని ధరఖాస్తులు పెండింగ్ ఉన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. హైద్రాబాద్ ప్రజాభవన్‌లో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లాకు చెందిన అర్జీదారులు సమర్పించిన ధరఖాస్తులపై సత్వర చర్యలు చేపట్టి తీసకున్న చర్యలు తెలియజేయాలన్నారు. ధరఖాస్తుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి సత్యప్రసాద్, డి మధుసూదన్‌నాయక్, ఖమ్మం ఆర్డీవో గణేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్ సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం ఆటోమెటీవ్ కార్ ఆక్ససిరీస్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ః**

ఖమ్మంలో ఆటోమెటీవ్ కార్ ఆక్ససిరీస్ ఖమ్మం నూతన షోరూంను రాష్ట్ర రెవిన్యూ శాఖ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కార్ స్పేర్ ఫార్ట్స్ అండ్ ఆక్స రిరీష్ రంగంలో మెట్రోపాలిటన్ నగరాలకు ఏ మాత్రం తీసిపోకుండా ఖమ్మం నగరం వర్తక, వాణిజ్య వ్యాపార రంగాలలో మరీంత విస్తరించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం చువకులు ఈ రంగంలో తమ ప్రావిణ్యతను, అనుభవాన్ని జత కలిపి వినియోగదారులకు నాణ్యమైన సేవలను మన్నికైన వస్తువులను అందించి వనియోగదారుల మన్ననలు పొందినప్పుడే తమ వ్యాపారాలు లాభసాటిగా అప్యాయతతో కొనసాగుతాయని మంత్రి పొంగులేటి అన్నారు. సంస్థ యజమానులు జావీద్, ఇమ్రాన్, ఇద్దరు కలిసి సంస్థను ఏర్పాటు చేసుకుని ఆటోమోటీవ్ కార్ ఆక్సిసిరీస్ నూతన షోరూం సేవలను మరీన్ని బ్రాంచులుగా విస్తరించే విధంగా కృషి చేయాలని మంత్రి పొంగులేటి ఆకాంక్షించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జావీద్, ఇమ్రాన్‌లు శాలువాతో ఘనంగా సత్కరించారు.



## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : మున్సిపల్ కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**

అసిస్టెంట్ కమిషనర్ సంపత్ కుమార్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన కంప్లైంట్స్ ఏ డిపార్ట్మెంట్‌కి ఏ సమస్యలపై వస్తున్నాయి అనేది కమీషనర్ స్వయంగా పరిశీలించి ఆయా శాఖల అధికారులతో మాట్లాడి ఆ కంప్లైంట్స్‌ని త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## పెట్టుబడులు పెడితే రెట్టింపు నగదు చెల్లిస్తామని నమ్మపలికే స్కీంను నమ్మవద్దు

**ఖమ్మంక్రైం, ప్రభాతవార్త :**

పెట్టుబడులు పెడితే రెట్టింపు నగదు చెల్లిస్తామని నమ్మబలికే స్కీంల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసు కమీషనర్ సునీల్‌దత్ అన్నారు. పోలీసు కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. బాధితుల ఫిర్యాదులలో ఇన్వెస్ట్మెంట్ స్కీం పేరుతో లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టిన దివ్యాంగులను మోసం చేశారని నగరానికి చెందిన పలువురు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు పోలీసు కమీషనర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోలీసు కమీషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 25 మంది బాధితుల ఫిర్యాదులను



క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసు కమీషనర్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో అధికంగా భూ వివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు, భార్యభర్తల సమస్యలపై వచ్చిన భాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశించారు.

## ఖమ్మం డివిజన్ ఇఇగా వెంకటరెడ్డి బాధ్యతల స్వీకరణ

**ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 19:**

ఖమ్మం డివిజన్ పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా(ఇఇ) గుర్రాల వెంకటరెడ్డి సోమవారం పదవీబాధ్యతలు



స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో మధ్యాహ్నం బాధ్యతలు చేపట్టిన ఆయన్ని యస్‌ఇ జివి రామచంద్రమౌళి సమక్షంలో శాలువాతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మధిర, ముదిగొండ, ఖమ్మం, తిరుమలాయపాలెం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కెవికె శ్రీనివాసరావు, జివి కోటేశ్వరరావు, యు. మహేష్‌బాబు, కె.వేణుగోపాల్‌రావు పుష్పగుచ్చాలతో అభినందించారు.

## ఇన్‌చార్జ్జి డీఎం అండ్ హెచ్‌వోగా సుబ్బారావు

### జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బాధ్యతలు స్వీకరణ

**ఖమ్మం,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ః**

ఇన్‌చార్జ్జి డీఎం అండ్ హెచ్‌వో డా।7 సుబ్బారావు నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సోమవారం డా।। సుబ్బారావు,



ఇన్‌చార్జ్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారిగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో క్షయ నివారణ అధికారిగా పనిచేస్తున్న డా।। సుబ్బారావు సీనియర్ వైద్యులుగా ఉంటూ పాలన పరమైన అంశంలో ఆయనకు అనుభవం ఉంది. డీఎం అండ్ హెచ్‌వోగా పనిచేసిన డా।। మాలతికి కాలు ప్యాక్చర్ కావడంతో ఆమె స్దానంలో ఇన్‌చార్జ్జిగా డా।। రాములునాయక్‌ను ప్రభుత్వం నియమించింది. అనుహంగా కొన్ని రోజుల వ్యవధిలోనే ఆయన స్దానంలో ఇన్‌చార్జ్జి డీఎం అండ్ హెచ్‌వోగా డా।। సుబ్బారావును కలెక్టర్ విపి గౌతమ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## నేడు దేవాలయ నాలుగవ వార్షికోత్సవం



**ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 19:**

శ్రీ భ్రమరాంభికా సమేత అమరలింగేశ్వరస్వామి, సీతారామస్వామి, శ్రీ విఘ్నేశ్వర స్వామి, శ్రీ జ్ఞానసరస్వతీ దేవి దేవాలయాలు, శ్రీ ముత్యాలమ్మ, మైసమ్మ మందిరాల ప్రాంగణంలో మంగళవారం టిఎన్‌జివోస్ కాలనీ ఇ బ్లాక్‌లో నాలుగవ వార్షికోత్సవం జరుగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, కన్వీనర్ కోలా రాంబాబు తెలిపారు. ఉదయం 6 గంటలనుండి సమస్త విగ్రహదేవతలకు అభిషేకాలు, నూతన అలంకరణలు, సర్వతోభద్ర మండపారాధన, హోమం కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. దేవాలయ నిర్మాణం జరిగి 4 వ సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా 5వ సంవత్సరం ప్రవేశాన్ని పురస్కరించుకొని ఈ వార్షిక మహోత్సవానికి విచ్చేసే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేశామని అధిక సంఖ్యలో భక్తులు హాజరై కొలువైవున్న దేవతలందరి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.




# రోడ్డు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాయం శంకుస్థాపన

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19 : పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం మణుగూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ఏరియాలో రూ.22.50లక్షల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.22.50 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మించడం జరుగుతుందన్నారు. పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీఆర్డీఈ సైదిరెడ్డి, ఏఈ రామారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, వైస్ ఎంపీపీ కేవీరావు, సౌజన్య, పుచ్చకాయల శంకర్, నామా వెంకటేశ్వరరావు, వెంకట్రావ్‌గౌడ్, పాల్వంచ రాములు, మానస తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఫ్రిజ్ వితరణ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19 :




మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మణుగూరు కో-ఎడ్యుకేషన్ హై స్కూల్ విద్యార్థులకు బుర్ర సీతారాములు తన తండ్రి జ్ఞాపకార్థం రూ.40 వేలు విలువగల ఫ్రిజ్ అందజేశారు. అనంతరం లయన్స్ క్లబ్ చార్టర్డ్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు, అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావులు మాట్లాడుతూ తనవంతు సహాయంగా సీతారాములు ముందుకు వచ్చి విద్యార్థుల కోసం ఫ్రిజ్ అందజేయడం అభినందనీయం అన్నారు. తొలుత ఫ్రిజ్ దాత సీతారాములును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జి.నాగశ్రీ, లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ దుస్సా సమ్మయ్య, గాజుల రమేష్‌కుమార్, అడబాల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను కలిసిన కాంగ్రెస్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19 :



మణుగూరు మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన టి.శ్రీనివాసరావును సోమవారం మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు, గాండ్ల సురేష్, కొర్సా ఆనంద్, బోడ శ్రీనునాయక్, రవి, షాబీర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంత్‌శ్రీసేవాలాల్ జయంతి ఉత్సవాలు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19 :

ఈ నెల 20న పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండల కేంద్రంలో సంత్‌శ్రీసేవాలాల్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు డీఆర్‌డీవో పీడీ ఎన్.విద్యాచందన తెలిపారు. ఆమె సోమవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 15 నుండి 21 వరకు సంత్‌శ్రీసేవాలాల్ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ నెల 20న అశ్వాపురం మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు.



## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

### విద్యార్థులు పరీక్షల్లో రాణించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం

పినపాక, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19, 20 తేదీల్లో నిర్వహిస్తున్న మండల స్థాయి టాలెంట్ టెస్ట్ మొదటి రోజు మండల కేంద్రం పినపాకలో నిర్వహించారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గత 25 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. విద్యారంగంలో నిష్ణాతులైన ప్రముఖ వ్యక్తులచే ప్రశ్నాపత్రం రూపొందించినట్లు తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం టాలెంట్ టెస్ట్ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న వేళ ఎస్ఎఫ్ఐచే నిర్వహించే టాలెంట్ పరీక్షలు విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. మండల స్థాయిలో పరీక్షల్లో రాణించిన మొదటి 5 మంది విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ఈనెల 24న నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన మొదటి ముగ్గురికి రూ.5000, 3000, 1500 నగదు బహుమతితో పాటు షీల్డ్ అందించనున్నట్లు ఆయన తెలిపారు. టాలెంట్ టెస్ట్‌కు జిల్లా ఉపాధ్యక్షులు సందీప్, నాగకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు రామ్‌చరణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు పనులు ప్రారంభం

పినపాక, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



మండల పరిధిలోని మల్లారం గ్రామ పంచాయతీలో ఎన్ఆర్ఈజీఎస్‌లో మంజూరైన సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గొడిశాల రామనాధం సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమరం వెంకటేశ్వర్లు, కొమరం రాములు, పడిగా నర్సింహారావు భద్రి, శఖమూడి సురేందర్, పాయం సూర్యనారాయణ, పడిగ సాయి, దబ్బకట్ల కృష్ణ, పోలేబోయిన పాపారావు, సోయం చుక్కయ్య, మహిళా కార్యకర్తలు, చందా మధు, బండి గంగాభవాని, ఇర్ప రాధ పాల్గొన్నారు.

## సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతోత్సవాల్లో పాల్గొనండి

### -సేవాలాల్ కమిటీ అధ్యక్షుడు హరిశ్చంద్రనాయక్

భద్రాచలం, ప్రభాతవార్త :



సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా భోగ్ బండారో కార్యక్రమం ఈ నెల 21వ తేదీన అధికారికంగా నిర్వహించనున్నట్లు సంత్ సేవాలాల్ కమిటీ అధ్యక్షుడు హరిశ్చంద్రనాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని భద్రాచలంలోని ఐటిడిఏ పక్కన గల గిరిజన భవనంలో బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించడానికి సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు నిర్ణయించినందున ఈ కార్యక్రమానికి లంబాడి బంజారా తెగకు చెందిన వారు, అధికారులు తప్పకుండా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## చర్లలోని సమ్మక్క-సారలమ్మల భక్తులకు ఆర్టీసీ శుభవార్త !

చర్ల, ప్రభాతవార్త :

ఈ నెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు ములుగు జిల్లా మేడారంలో జరగనున్న సమ్మక్క-సారలమ్మల జాతరకు వెళ్ళే భక్తులకు సత్తుపల్లి బస్ డిపో శుభవార్త చెప్పింది. చర్ల నుండి మేడారం వరకు సత్తుపల్లి ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు సర్వీసులను ఈ నెల 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు నడిపేందుకు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. చర్ల బస్టాండ్ నుండి ప్రతి రోజు ప్రతి అరగంటకు ఒక బస్ సర్వీసు చొప్పున తిప్పనున్నట్లు వెల్లడించారు. పెద్దలకు టిక్కెట్ ధర రూ.250, పిల్లలకు రూ.140లుగా కేటాయించడం జరిగిందని, కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## చర్ల తహసిల్దార్‌గా శ్రీనివాస్

చర్ల, ప్రభాతవార్త ::

చర్ల నూతన తహసిల్దార్‌గా శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇంచార్జ్ తహసిల్దార్‌గా బాధ్యతలు నిర్వహించిన భరణిబాబు డిప్యూటీ తహసిల్దార్ బాధ్యతలు నిర్వహించనున్నారు. పార్లమెంట్ ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చిన ఆయన గతంలో భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహించారు.



# విద్యార్థి జీవితంలో పదోతరగతి ఎంతో కీలకం




ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకమైందని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పది విద్యార్థులకు స్థానిక సింగరేణి పాఠశాలలో టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ముందుకు ప్రశ్నపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. వార్షిక పరీక్షల ముందు విద్యార్థుల్లో టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం వల్ల పరీక్షలంటే భయం దూరమవుతుందని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం ఉత్తీర్ణత మాత్రమే సరిపోదని మంచి గ్రేడ్ పాయింట్లు సాధిస్తేనే ఫలితం ఉంటుందని అన్నారు. వార్షిక పరీక్షలకు సమయం తక్కువగా ఉన్నందున ప్రణాళికను రూపొందించుకుని సమయాన్ని వృథా చేయకుండా చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. సెల్‌ఫోన్‌లకు, టీవీలకు ఈ నెలరోజులు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు ఆశయాలకు అనుగునంగా విద్యార్థులు రాణించాలని సూచించారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థులకు సరైన సలహాలు సూచనలను ఇస్తూ చదువుపై ఆసక్తికలిగేలా విద్యాభోదన చేయాలని అన్నారు. పది వార్షిక పరీక్షల్లో ప్రతి విద్యార్థి మంచి గ్రేడ్ పాయింట్లు సాధించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, డీవైఎస్ఐ జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్యా అభిమన్యు, శ్రీనివాస్, కె.ప్రవీణ్, నర్సింహారావు, సౌజన్య, సరళ, కె.కిషన్ పాల్గొన్నారు.

# తాగుబోతులకు అడ్డాగా ఆరోగ్య ఉపకేంద్రం



కురవి,ఫిబ్రవరి19,ప్రభాతవార్త పల్లెల్లో కార్పోరేట్ హాస్పిటల్‌కి దీటుగా భావించే పేద ప్రజలు నమ్ముకున్న మహబూబాబాద్ జిల్లా కురవి మండలం మొద్గులగూడెం గ్రామ ఆరోగ్య ఉపకేంద్రం కిటికిలు, అద్దాలు గుర్తుతెలియని వ్యక్తులు మద్యం సేవించి పగులగొట్టారని గ్రామస్థులు తెలుపుతున్నారు. ఎంతో వ్యయంతో ఆసుపత్రిని కట్టించి చుట్టుప్రక్కల తాండాలకు కూడా ఈ ఒక్క ఉపకేంద్రం ఉన్నందున పేషంట్లు భారీగా వస్తూ వైద్యం చేయించుకుంటున్నారు. అలాంటి ఆరోగ్య ఉపకేంద్రం ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో కిటికిలు, అద్దాలు పగులగొట్టి ఉడడంతో అటువైపు వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారు. ఈ ఆరోగ్య ఉపకేంద్రానికి కనీస భద్రత లేకుండా పోయిందని ఇప్పటికే మూడుసార్లు పిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని ప్రజలు వాపోతున్నారు. ఇంతా జరుగుతున్న పోలీస్, వైద్యాధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు అంటున్నారు. గతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా అవి పనిచేయకపోవడంతో గ్రామంలో దొంగతనాలు, గొడవలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు మరల జరుగకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మీరు పట్టభద్రులా..

## - అర్హత ఉంటే నమోదు చేసుకోండి
## - ఓటు ప్రాముఖ్యత ఎంతో ప్రాధాన్యత
## - ఎమ్మెల్సీ ఓటులో భాగస్వాములు కండి
## - మార్చి 14 వరకు ఆఖరిగడువు



రఘునాథపాలెం, ప్రభాతవార్త

మీరు పట్టభద్రులా అర్హత కలిగివున్నారా ఔను అయితే ఆలస్యం చేయకండి ఇప్పటికే మూడు దఫాలుగా ఓటు హక్కు నమోదుకు గడువును పొడిగించారు. తాజా సమాచారం మేరకు ఎమ్మెల్సీ ఓటులో భాగస్వాములు కావాలంటే తప్పనిసరిగా నమోదు చేసుకోండి ఓటు ప్రాముఖ్యత దాని ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. అధికార యంత్రాంగం ప్రకటన ప్రకారం మార్చి 14వ తేదీ వరకు పట్టభద్రులు ఓటుహక్కు నమోదు చేసుకోవడానికి ఆఖరు గడువు విధించారు. 2020 నవంబర్ 1వ తేదీనాటికి డిగ్రీ పూర్తిచేసిన పట్టభద్రులకు ఈ అవకాశం కల్పించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంతో పాటు చైతన్యం కలిగిన యువతీయువకులు ఓటుహక్కు నమోదులో తాత్సారం చేయకండా అప్రమత్తం కావాల్సివుంది. ఈ మేరకు ఖమ్మం నల్గొండ, వరంగల్ ఎమ్మెల్సీ పట్టభద్రుల స్థానానికి త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మొదటి ప్రాధాన్యత ఓటు ఆవశ్యకతను ప్రధానరాజకీయ పార్టీలు జాగ్రత్తలు తీసుకొంటూ ప్రస్తుతం జాబితాలో ఉన్న పేర్లను సేకరిస్తున్నారు. స్వపక్ష, విపక్ష పార్టీల నాయకత్వం పోటీపడుతు పట్టభద్రుల ఓటుహక్కు నమోదులో చైతన్య పరుస్తు ప్రధానంగా వివిధ కళాశాలల్లో ఇప్పటికే వారిని చైతన్యపరుస్తూ అప్రమత్తమయ్యారు. మొత్త మీద ఈ మూడు జిల్లాల పరిధిలో ఓటుహక్కు నమోదులో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇప్పటికే ముందంజలో ఉన్నట్లు సమాచారం. గడువు పొడిగించడంతో దీన్ని మరింతగా ఎక్కువ సంఖ్యలో నమోదు చేయడంతోపాటు, ఎమ్మెల్సీస్థానాన్ని కైవసం చేసుకోవడానికి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రకటన వెలువడనప్పటికీ ముందుగానే ఓటు సంఖ్యను పెంచడానికి కృషి చేస్తున్నారు.





# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ముస్తఫానగర్ ప్రాంతం నందు సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం 1 టౌన్ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా రాష్ట్ర కిసాన్మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు, శ్రీ రక్షా హాస్పిటల్ అధినేత గోంగూర వెంకటేశ్వర్లు పాల్గొని పూలమాలలు వేసి, శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్, మంద సరస్వతి, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతమల్ల వీరస్వామి, జిల్లా అధికార ప్రతినిధి మారుతు వీరభద్ర ప్రసాద్, 1 టౌన్ ప్రధాన కార్యదర్శి డి.కొండ శ్యామ్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల రీగన్ ప్రతాప్, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం లీగల్ కన్వీనర్ తుమ్మ శివ, 1 టౌన్ ఉపాధ్యక్షులు పాలెపు రాము, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# 22న అన్నపూర్ణ కాశీవిశ్వేర స్వామికి రుద్రాభిషేకం

## - వార్షికోత్సవ సంబురాలకు ముస్తాబు



గార్ల, ఫిబ్రవరి19 ప్రభాతవార్త: మండల పరిదిలోమండల కేంద్రానికి 1.5కి.మి కూతవేటు దూరంలో గల రాజ్యతండా గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీశ్రీశ్రీఅన్నపూర్ణదేవి సమేత కాశీవిశ్వేశర స్వామి ఆలయంలో ఈనెల22న అన్నపూర్ణ కాశీవిశ్వేర స్వామికి రుద్రాభిషేకం, రుద్రహోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడునని ఆలయపూజారి డి.శ్రీనుస్వామి తెలిపారు. ఆలయ నిర్మాణం ప్రాణప్రతిష్ట జరిగి 2వసంతాలు నింపుకొని 3వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్బంగా ఆలయం వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించబడునని అందుకు ఆలయం రంగులను అద్దుకొని, స్వామివారు అంగరంగ వైభవంగా ముస్తాబైనారు. ఆలయంలో స్వావారికి ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం, హోమం నిర్వహించబడునని, గ్రమంలోని భక్తులు పసుపు, గంధం రంగు సంప్రదాయ దుస్తులు స్త్రీలు, పురుషులు ధరించి ప్రత్యేక శోభయాత్ర ఉంటుందని పూజారి తెలిపారు. ఈనె22 గురువారం తెల్లవారు జాము 4.30గం.లకు వేదపండితులు చల్లా రామశాస్త్రీ బృందంచే నిర్వహించబడే స్వామివారికి రుద్రాభజషేకం, అనంతరం రుద్రహోమం ప్రత్యేక పూజలలో ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న, నూతన భక్తులు ప్రతి ఒక్కరు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు ప్రాప్తులు కాగలరని, మద్యాహ్నం 12.01ని.లకు అన్నపూర్ణ దేవి స్వరూపం స్వామివారి అన్నప్రసాదం భక్తులు స్వీకరించాలని పూజారి కోరారు. సాయంత్రం 7గంటలకు శివనామసంకీర్తన భజన కార్యక్రమం కలదని భక్తులందరు పాల్గొనాలని కోరారు.

## జిల్లా అధికారులుగా వివిధ శాఖల్లో గెజిటెడ్ ఆఫీసర్లను నియమించాలి -పీడీఎస్‌యూ



*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

జిల్లాలో వివిధ శాఖలలో జిల్లా అధికారులుగా నాన్ గెజిటెడ్ అధికారులను నియమించడం సరికాదని, క్షేత్రస్థాయిలో ఆ శాఖలలో సమస్యలు ఉంటున్నాయని, కావున అనుభవం కలిగిన గెజిటెల్ అధికారులను మాత్రమే నియమించాలని పీడీఎస్‌యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగేలా శివప్రశాంత్ సోమవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. జిల్లా కలెక్టర్ ఈ విషయాలపై విచారణ చేసి ప్రజల సమస్యలను పరిష్కారం చేయాలని, నాన్ గెస్ట్ అధికారులను తీసీ గెజిటెడ్ అధికారులను నియమించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్‌ని కలిసిన మాజీ ఎమ్మెల్యే పొదెం



*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపదాస్ మున్షిని సోమవారం హైద్రాబాద్‌లో భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతుకూరి ధర్మారావు, ఏనుగుల అర్జున్‌రావు, ఎంపీటీసీ భద్రం, రామలక్ష్మణ్, కౌన్సిలర్‌లు తంగెళ్ళ లక్ష్మణ్, కాసుల వెంకట్, ఎం.ఏ.రజాక్, కొండలు, మాదా శ్రీరాములు, కంభంపాటి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా పాఠశాలలో సేవాలాల్ జయంతి నిర్వహించడం విడ్డూరం

**-విచారణ చేసి సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలి ..ఏఎస్పీ**



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఆదివాసీ సంక్షేమ పరిషత్ భద్రాచలం డివిజన్ శాఖ సమావేశం దుమ్ముగూడెం అచ్యుతాపురం గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు దొర మాట్లాడుతూ .. సేవాలాల్ జయంతిని ప్రభుత్వ అనుమతులు లేకుండా ఏకలవ్య మోడల్ స్కూల్ చర్లలో అధికారికంగా నిర్వహించినట్లు పత్రికలో వెలువడిందని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలోని భద్రాచలం, పాల్వంచ, క్రిష్ణసాగర్, టేకులపల్లి, గాంధీపురంలో ఉన్నటువంటి ఏజెన్సీ గురుకుల పాఠశాల, ఏకలవ్య మోడల్ స్కూల్‌లో అధికారికంగా జయంతిని నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయని, వాటిపై విచారణ చేసి ప్రిన్సిపాల్‌లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాలకు సంబంధించిన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న ఈ గురుకుల పాఠశాలలో మతాలకు అడ్డగా మారడం దురదృష్టకరమని ఆరోపించారు.

## శ్రీ రాజశ్యామల అమ్మవారి యాగంలో మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే



*సత్తుపల్లి, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణంలోని పెద్ద వంతెన సమీపంలో వేంచేసి యున్న శ్రీలక్ష్మి గణపతి ఆలయ ఆవరణలో ఆలయ వ్యవస్థాపకులు, పురోహితులు పేరాల సుబ్రహ్మణ్య శాస్త్రి వాణిల ఆధ్వర్యంలో తలపెట్టిన శ్రీ రాజశ్యామల అమ్మవారి యాగం అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. లోక కళ్యాణార్దం ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని తలంపుతో శ్రీ లక్ష్మి గణపతి ఆలయ సమీపంలో 108 రోజుల పాటు ఏర్పాటు చేసిన శ్రీ రాజశ్యామల అమ్మవారి యాగం 10 రోజు సోమవారం రాష్ట్ర వ్యవసాయశాఖ, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాఘమయిలకు ఆలయ వ్యవస్థాపకులు, అర్చకులు పేరాల సుబ్రహ్మణ్యశాస్త్రి వాణిలు , ఆలయ కమిటీ బాధ్యులు మేళాతాళాలతో వారికి సాధరంగా స్వాగతం పలికారు. శ్రీ లక్ష్మ గణపతి ఆలయంలో గతంలో రాజ్యశ్యామల అమ్మవారికి లోక కళ్యాణార్ధం అర్చకులు పేలాల సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏడాది కూడా అదే ఆనవాయితిలో నిర్వహించడం జరుగుతుంది. ప్రతి రోజు భక్తులు మరియు ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుంది.

## బీజేపి నేతకు నివాళ్లు అర్పించిన మంత్రి తుమ్మల



*సత్తుపల్లి, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:*

బీజేపీ సినియర్ నాయకులు దుగ్గి అప్పిరెడ్డి మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయన స్వగ్రామమైన వేంసూరు మండలం, సత్యనారాయణపురం గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి సోమవారం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. బీజేపీ పార్టీలో సుదీర్ఘకాలం పాటు ఆ పార్టీ అభివృద్ధి కోసం మచ్చ లేని నాయకుడిగా పనిచేసిన దుగ్గి అప్పిరెడ్డి ఆయన ప్రజలకు చేసిన సేవలను ఈ సందర్భంగా మంత్రి తుమ్మల గుర్తు చేశారు. ఆయన మృతి పట్ల ఆ కుటుంబానికి సానుభూతి తెలిపారు. మంత్రి వెంట కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, మాజీ సర్పంచ్ సైదుద్దీన్;, కాంగ్రెస్ నాయకులు వెల్ది జగన్మోహన్‌రావు తదితరులు ఉన్నారు. అనంతరం లచ్చన్న గూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యానికి గురైయ్యారు. ఈవిషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.

## కమిషనర్‌ను కలిసిన మున్సిపల్ చైర్మర్



*సత్తుపల్లి, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:*

సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్‌గా మొదటిసారిగా పధవీ బాధ్యతలు స్వీకరించిన ఎం. రవిబాబును మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కౌన్సిలర్‌లు సోమవారం మర్యాధపూర్వకంగా కలిశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోత్తూరు ఉమా మహేశ్వరరావు, కౌన్సిలర్‌లు షేక్. చాంద్‌పాషా, ప్రవీణ్, అద్దంకి అనీల్,రఘు తదితర కౌన్సిలర్లు కలిసి కమిషనర్‌కు శాలువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు.




## అల్పాహారానికి విరాళం అందజేసిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*

10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశలల్లో విద్యాశాఖ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం నిమిత్తం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రూ.10వేలను వితరణ చేశారు. విద్యార్థులకు అల్పాహారం అందజేసిన అనంతరం జారె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మంచిగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా చెకుముఖి పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థులను జారె అభినందించారు. ఇదిలా ఉండగా హెచ్ఎం హనుమంతరావు రూ.3వేలు, మాజీ సర్పంచ్ మడకం రాజేష్ రూ.2వేలు అల్పాహారంకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రా వసంతరావు, తుమ్మల వెంకటరావు, కాసాని ప్రసాద్, జూపల్లి ఉపేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం మండల కేంద్రం అశ్వారావుపేటలో పర్యటించారు. ఈ నేపథ్యంలో స్థానిక మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించిన జారె విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా జరిగిన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట ప్రభుత్వ వైద్యశాలలో ఎప్పటి నుండో



ఎదురుచూస్తున్న మార్చురీ గది నిర్మాణానికి రూ.24.50లక్షల నిధులు మంజూరి కాబడ్డాయని త్వరలో పనులు ప్రారంభమౌతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ కుటుంబానికి ఆర్థిక చేయూత

*ఆత్మకూరు(ఎం),ఫిబ్రవరి19, ప్రభాతవార్త:*

మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ చౌక ధరల దుకాణం రేషన్ డీలర్ తవిటి మల్లారెడ్డి గుండెపోటుతో మరణించారు. మృతుని కుటుంబానికి జిల్లా రేషన్ డీలర్‌ల సంక్షేమ సంఘం రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం మృతుని కుటుంబ సభ్యులకు అందజశారు. ఈ కార్యక్రమంలో ఏలుగుల రాజయ్య, కందుల శంకర్, జిల్లా కొయ్యలగూడెం వెంకటేష్, ు సుర్వీ వెంకటేష్ గౌడ్, పాల్గొన్నారు.

## వైరా నూతన ఎంవిఐగా బాధ్యతలు చేపట్టిన వరప్రసాద్

వైరా, ఫిబ్రవరి19,ప్రభాతవార్త:



వైరా మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్‌గా ఏ.వరప్రసాద్ సోమవారం వైరా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన శంకర్‌నాయక్ బదిలీపై ఆసిఫాబాద్ జిల్లాకు వెళ్లిన విషయం విధితమే. ఖమ్మంలో విధులు నిర్వహిస్తున్న వరప్రసాద్ ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. వాహనాలకు అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తనను నేరుగా సంప్రదించాలని కోరారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి లాప్టాప్ వితరణ



వైరా, ఫిబ్రవరి19,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎంతోమంది విద్యార్ధులకు ఆర్ధిక సాయం అందించి వారి ఉన్నతికి చేయూతను అందించామని వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరు మధుసూదన్‌రావు అన్నారు. ఆర్ధికంగా వెనుకబడి ఉన్నత చదువులు చదువుతూ చదువులో రాణిస్తూ ఉన్నవారిని ఎల్లవేళలా ఆదుకుంటామని అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాన మండపం నందు క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమెరికాలో ఉంటూ స్వదేశంలో విద్యార్ధుల కోసం సహాయాన్ని అందించాలని ఉద్దేశ్యంతో డాక్టర్ సుమలత దంపతుల ధాతృత్వంతో నంబూరు మధుసూదన్‌రావు ప్రోత్సాహంతో ఇంజనీరింగ్ చదువుకునే వైరాకు చెందిన షేక్ బాజీబాబా విద్యార్ధికి లాప్టాప్ సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, కొల్లా రాంబాబు, పోలా శ్రీనివాసరావు, కట్ల సురేష్, తాడికొండ రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి వద్దిరాజుకు శుభాకాంక్షలు



వైరా, ఫిబ్రవరి19,ప్రభాతవార్త:

రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికవుతున్న ఎంపి వద్దిరాజు రవిచంద్రకు వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## అప్రకటిత కరెంటు కోతలు నివారించాలి

గుండాల,ఫిబ్రవరి19, ప్రభాతవార్త:

గుండాల మండలంలో అప్రకటిత కరెంటు కోతలు నివారించి వ్యవసాయానికి నాణ్యమైన కోతలు లేని కరెంటు ఇవ్వాలని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మాట్లాడుతూ.. గుండాల మండలంలో ఒక పక్క భూగర్భ జలాలు అడుగంటి, మరోపక్క సాంకేతిక కారణాల వల్ల గతం వారం రోజులుగా గంటల తరబడిగా కరెంటు సరిగా రావడం లేదని తెలిపారు. లోపాలు లేని, నాణ్యమైన కోతలు లేని కరెంటు ఇవ్వకపోతే సబ్ స్టేషన్‌ల ముందు రైతులతో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## విధుల్లో చేరిన నూతన ఎస్సై రాజారాం

కారేపల్లి,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :



కారేపల్లి ఎస్సైగా పనిచేసి ఖమ్మంకు బదిలీపై వెళ్ళిన పి రామారావు స్దానంలో నూతనంగా కారేపల్లి ఎస్సైగా ఎన్ రాజారాం సోమవారం బాధ్యతలు చేపట్టారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కరకగూడెం నుంచి బదిలీపై వచ్చి కారేపల్లి ఎస్సైగా రాజారాం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... శాంతి భద్రతలకు ఎవ్వరు భంగం కలిగించవద్దు. అసాంఘిక కార్యక్రమాలకు ఎవ్వరు పాల్పడవద్దు. చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకోవద్దు, అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఎస్సైను సన్మానించిన మున్నూరు కాపు నేతలు



కారేపల్లి,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

సింగరేణి మండలం ఎస్సై పుష్పాల రామారావు బదిలీపై వెలుతున్న సందర్బంగా మండలానికి చెందిన మున్నూరు కాపు నేతలు సోమవారం పోలీస్ స్టేషన్‌లో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... కారేపల్లి మండలంలో నిరుపేద బలహీన వర్గాలకు చేసిన సేవా కార్యక్రమాలు గుర్తు చేస్తూ తన విధులను నిర్వర్తించిన తీరును ప్రశంసించారు. శాంతి భద్రతల పర్యవేక్షణతో పాటు పలు చట్టాలకు గ్రామాల్లో అవగాహన కల్పించడంలో సపలీకృతుడైనట్లు తెలిపారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు, గిరిజనులకు, ఆదివాసీలకు, వికలాంగులకు తన వంతు సహకారం అందజేశారన్నారు. భవిష్యత్తు ఉన్నత స్దాయిలో పదవులు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అడప పుల్లారావు, తేళ్ళ శ్రీనివాసరావు, గమిడి నర్సింహారావు, ముత్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పోస్టులన్నిటిని భర్తీ చేయాలి

### కలెక్టర్‌కు పీడీఎస్‌యు జిల్లా కమిటీ వినతి

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:



గురుకుల పోస్టులన్నిటిని పై నుంచి కిందికి(డీఎల్, జెఎల్, పీజీటీ, టీజీటీ) పద్ధతిలో భర్తీ చేయాలని, టీఎస్‌పీఎస్‌సీ జెఎల్ ఫలితాలను వెంటనే ప్రకటించడంతో పాటు అభ్యర్థుల నుండి రిలిక్విష్మెంట్ ఆప్షన్స్ తీసుకోవాలని, అలాగే పోస్టులు బ్యాక్ లాగ్‌గా మిగిలిపోకుండా రెండవ లిస్టును ప్రకటించాలని, అన్ని పోస్టులకు జనరల్ ర్యాంక్ లిస్టు(జీఆర్ఎల్)ను ముందుగానే ప్రకటించాని కోరుతూ పీడీఎస్‌యూ, పివైఎల్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మెరకు ఖమ్మం జిల్లా పిడిఎస్‌యు, పివైఎల్ కమిటీల ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో ఖమ్మం జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్, పివైఎల్ జిల్లా నాయకులు చందులు పాల్గొని మాట్లాడుతూ.. గురుకుల నియామకాల్లో జనరల్ ర్యాంక్ లిస్ట్ ప్రకటించకపోవడంతో అభ్యర్థులకు అనేక అనుమానాలు వస్తున్నాయని, ఈ అనుమానాలను నివారించడం కోసం తక్షణమే గురుకుల సహా ఇతర పోస్టులు అన్నిటికీ జనరల్ ర్యాంక్ లిస్టును ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్(టీఎస్‌పీఎస్‌సీ) జూనియర్ లెక్చరర్ ఫలితాలను కూడా ముందుగా ప్రకటిస్తే మరింత మందికి న్యాయం జరుగుతుందని వారు ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా నాయకులు వడ్లమూడి సతీష్, సందీప్, లాల్ పాషా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## చిన్ననాటి స్నేహితునికి సహకారం



కారేపలి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

రహదారి ప్రమాదంలో గాయాలపాలై ఉపాధి అవకాశాలు లేక ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాన్ని చిన్ననాటి స్నేహితులు తమ వంతు బాధ్యత అనుకొని బాధిత కుటుంబానికి ఆర్ధిక సహాయం సోమవారం అందజేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి 1993బ్యాచ్ పూర్వ విద్యార్థులు సింగరేణి మండలం పేరేపల్లి గ్రామానికి చెందిన శివ అగర్వాల్ వృత్తి రీత్యా హైదరాబాదులో స్ధిరపడ్డారు. గత 4నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో వారి కుటుంబం గాయాలపాలైయ్యారు. దీంతో ఆ కుంటుంబం ఉపాదిని కోల్పోయి ఆర్ధిక ఇబ్బందుల్లో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న తోటి మిత్రులు తన తోటి మిత్రునికి సహాయం చేయాలనే నిశ్చయంతో రూ. 26వేలును అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ బాల్య మిత్రులు హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కందుల ప్రసాద్, నక్క వినయ్ సాగర్, నిర్మల, డిస్కామ్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ తులసిరామ్, అదేర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



కారేపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

సింగరేని మండల ఎంపీడీవో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జి సురేందర్‌ను సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో కాంగ్రెష్ పార్టీ మండల నాయకులు కలిసి అభినందనలు తెలుపుతూ... శాలువా కప్పి సన్మానించారు. మండల అభివృద్ధి కోసం కృషి చేయాలని తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీడీవోకి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలంపల్ల మాజీ సర్పంచ్ దరావత్ భద్రునాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్షనాయక్, ఎస్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు నునావత్ సాయికిరణ్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు గుగులోత్ రాజేష్‌నాయక్, లావుడ్యా రాజ్‌కుమార్, వాంకుడోత్ రాంబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ

ఆత్మకూరు(ఎం),ఫిబ్రవరి19, ప్రభాతవార్త:

ప్రముఖ పారిశ్రామిక వేత్త, సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తొర్ర విష్ణు స్థానిక జి.ప.ఉ.పా.ఆత్మకూరు(ఎం) పాఠశాల గ్రంధాలయానికి సుమారు రూ.5వేలు విలువ గల పుస్తకములను పాఠశాల ప్రార్ధన సమయంలో బహుకరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్ధులను గ్రంధాలయం మనో వికాసానికి దోహదం చేస్తుందని, కనుక ప్రతీరోజు విద్యార్ధులు గ్రంధాలయం సందర్శించాలని, పుస్తకపఠనం చేయాలని కోరారు. అదేవిధంగా రేపటి నుంచి 10వ తరగతి విద్యార్ధులకు స్నాక్స్ అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.అరవిందరాయుడు, లైబ్రరీ ఇన్‌చార్జి ఎస్.అశోక్‌రెడ్డి, ఎస్‌వీఎం స్కూల్ కరస్పాండెంట్, గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల నర్సయ్య గౌడ్, పీఏసీఎస్ బ్యాంక్ సీఈఓ యాస కిరణ్ రెడ్డి, యువజన నాయకులు తవిటి వెంకన్న, తొండల అనిల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా దిరిశాల భద్రయ్య వర్ధంతి వేడుకలు



**తల్లాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కీ.శే. దిరిశాల భద్రయ్య ఐదవ వర్ధంతి వేడుకలు సోమవారం రాత్రి మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, గ్రామ శాఖ అధ్యక్షులు దుగ్గినేని గోపయ్య తదితరులు భద్రయ్య స్థూపానికి నివాళులర్పించి, భద్రయ్య గ్రామానికి, పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోవిందు శ్రీనివాసరావు, తుమ్మలపల్లి సత్యవతి, తుమ్మలపల్లి రమేష్, పాపినేని మదనయ్య, పూనాటి సత్యమయ్య, మల్లిడి శేషయ్య, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు, దొడ్డ వెంకటయ్య, కోసూరు వెంకటేశ్వరరావు, గోగుల రాఘవ, గోవిందు నరసింహారావు, షేక్ నాగుల్‌మీరా, గుమ్మా వలరాజు, తాళ్ళూరి వెంకట్, గొడ్డ కృష్ణయ్య, తాళ్ళ ఆగస్టిన్, మరియన్న, అలవాట దావీదు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ స్వాధీనం



**తల్లాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

అక్రమంగా టిప్పర్ ద్వారా మట్టిని తరలిస్తుండగా మైనింగ్ శాఖ అధికారులు పట్టుకుని వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేశారు. మైనింగ్ శాఖల అధికారుల అనుమతి లేకుండా విచ్చలవిడిగా రవాణా చేస్తుండగా మైనింగ్‌శాఖ అధికారులు దాడి చేసి టిప్పర్‌ను పోలీసులకు అప్పగించారు.

## జక్కంపూడిని పరామర్శించిన ఎమ్మెల్యే



**తల్లాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పరామర్శించారు. సోమవారం ఆయన ఇంటికి వెళ్ళి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. విశ్రాంతి తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మెడికల్ రిపోర్ట్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్పై బి. కొండలరావు, కొమ్మినేని ప్రభాకరరావు, పైడిపల్లి రవి, దగ్గుల రఘుపతిరెడ్డి, వడ్డే రామారావు, సామినేని రామప్పారావు, షేక్ మీర్జామైబు, దీవెల కృష్ణయ్య, సంక్రాంతి భాస్కరరావు, అనిల్, డాక్టర్ రామకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**తల్లాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో జరుగుతున్న రోడ్డు పనులను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డును నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామినేని రామప్పారావు, వడ్డే రామారావు, పైడిపల్లి రవి, ఎం. రామకృష్ణ, జక్కంపూడి రమేష్, ఆలీబాబా పాల్గొన్నారు.




## సూర్య తేజ ఇండస్ట్రీస్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల



**పెనుబల్లి రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

మండల పరిధిలోని లంకాసాగర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సూర్య తేజ ఇండస్ట్రీస్ (రైస్ మిల్లు)ను సోమవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 11 కెవి విద్యుత్ లైన్ మరమ్మత్తులు



**కల్లూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఎర్ర బంజర గ్రామంలో పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం మధ్యలో 11 కెవి విద్యుత్ లైన్ ఉండటంతో తీగలకు ఆనుకొని చెట్లు ఉండుట వలన గాలి ధుమారంకు చెట్లు ఊగినప్పుడు మంటలు వస్తున్నాయి. దీంతో పాఠశాలలో విద్యార్థులు అంగన్‌వాడీ లలో పిల్లలు, ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని సంబంధిత శాఖ విద్యుత్ శాఖ, విద్యాశాఖకు మొరపెట్టుకోగా విద్యుత్ శాఖ అధికారి గణేష్ తమ సిబ్బందితో సోమవారం చెట్లను తొలగించి లైన్ క్లియర్ చేశారు. దీంతో అదే గ్రామ ప్రజలు విద్యుత్ శాఖ అధికారికి ప్రత్యేక ధన్యవాదాలు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, అంగన్‌వాడీ విద్యార్థుల తల్లిదండ్రులు, గర్భిణీ స్త్రీలు, గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.

## కల్లూరులో శివాజీ జయంతి వేడుకలు



**కల్లూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

శివాజీ జయంతి సందర్భంగా కల్లూరు పట్టణ ప్రజలు పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు లక్కినేని రఘు, వాసుదేవరావు, పలువురు ప్రముఖులు జాతీయ రహదారిపై ర్యాలీ ప్రదర్శనలు నినాదాలు చేస్తూ జయంతిని నిర్వహించారు.

# సింగరేణి బాధితులకు న్యాయం చేస్తాం



**సత్తుపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

సింగరేణి ప్రభావం మూలంగా కిష్టారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కిష్టారం ఓసీ ప్రభావం మూలంగా బొగ్గు లోడింగ్ చేసే సైలో బంకర్ వద్ద దుమ్ము, దూళి ప్రభావంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రజలు పడుతున్న బాధలను ఇటీవల అసెంబ్లీలో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఎమ్మెల్యే డా. రాఘమయి అన్నారు. కిష్టారం ఎస్సీ కాలనీలో సోమవారం రాత్రి సైలో బంకర్ మరియు బాంబ్ బ్లాస్టింగ్ మూ లంగా కాలనీలో తాము గత కొన్ని సంవత్స రాలుగా ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యేని స్వయంగా పిలిపించుకొని ఆమె దృష్టికి తీసుకెళ్లా రు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల సమ యంలో కిష్టారంలోని ఎస్సీ కాలనీ వాసులు, అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు,ఎస్సీ కాలనీ వాసులు సింగరేణి ప్రభావం వల్ల పడుతున్న వారి బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేరుస్తానని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. సింగరేణి ప్రభావం వల్ల దుమ్ము, దూళి రేగి ఊపిరి తిత్తుల వ్యాధులకు గురై ఎంతో మంది మృత్యువాతకు గురయ్యారని, వీరి ఆరోగ్యాలు బాగు పడాలన్నా, మృత్యువాత పడకుండా ఉండాలన్నా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి వీరిని వేరే చోటకు మార్చాలని తాను సింగరేణి సిఎండి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కోల్ బెల్ట్ పరిధిలోని 8 ఎమ్మెల్యేలు తాను తొలిసారిగా అసెంబ్లీలో సింగరేణి బాధితుల గురించి మాట్లాడినప్పుడు 8 మంది ఎమ్మెల్యేలు కూడా ప్రజలు పడుతున్న బాధలను యూనిట్‌గా వెళ్లి అందరం బాధితులకు న్యాయం చేసే ఆలోచనలో ఉన్నామని ఆమె అన్నారు. తాము ఈ ప్రాంత వాసులుగా ఉంటు న్నామని, మీలో ఒకరిగా ఉంటూ మీ సమస్యలే మా సమస్యలుగా పరిగణలోకి తీసుకొని మీరు అనుకున్న విధంగా మీ సమస్యలను పరిష్కరిం చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని డా. రాఘమయి దయానంద్‌లు కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. సైలో వల్ల డస్ట్ పడుతున్న మరియు బాంబ్ బ్లాస్టింగ్ వల్ల ఇబ్బందులు పడుతున్న వారి గురించి నెల రోజులు సింగరేణి జిఎం షాలెం రాజు పరిష్కారం దిశగా కృషి చేస్తానని కొత్తగూడెం ఏరియా ఎ స్ఓటు జిఎం కోటిరెడ్డి, సివిల్ ఏజిఎం రామకృష్ణలు అన్నారు. సింగరేణి డిఎంఎఫ్‌టి నిధులు కలెక్టర్ చేతిలో ఉంటా యని, సిఎస్ఆర్ నుండి రూ. 25 కోట్లు, ప్రభుత్వం నుండి రూ. 19 కోట్లు విలువైన పను లకు టెండర్ల ద్వారా పనులు చేయడం జరిగిం దన్నారు. ఎమ్మెల్యే చెప్పినట్లుగానే సింగరేణిలో స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు కల్పించే విధంగా కృషిచేస్తా మని, ప్రజలు సైలో బంకర్ వల్ల పడుతున్న ఇబ్బందులు సింగరేణి సిఎండి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని కిష్టారం పీవో ఎంవి. నర్సింహారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టి యుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ చెట్టుమాల రేణుకా ఈశ్వర్, కొలపనేని ధనుంజయ్, స్థానికులు విష్ణువర్ధన్‌రావు, ఎస్టీఆర్,సింగరేణి ఎస్ఇ సివిల్ మదీనాపాషా, తహసీల్దార్ యోగేశ్వరరావు, వెల్ఫేర్ అధికారి సంధీప్, గ్రామస్థులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ స్ఫూర్తితో బిజేపి శ్రేణులు పని చేయాలి

**-బిజేపి రాష్ట్ర, జిల్లా నేతలు**

**శ్రీధర్‌రెడ్డి, సత్యనారాయణ పిలుపు**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*



భారతజాతి సగర్వంగా చెప్పుకునే గొప్ప మరాఠ యోధుడు, పోరాటధీరుడు, భరతమాత ముద్దు బిడ్డ చత్రపతి శివాజీ మహరాజ్ అని బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బిజేపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారయణ వెల్లడించారు. చత్రపతి శివాజీ స్ఫూర్తితో బిజేపి శ్రేణులు పని చేయాలని వారు కోరారు. సోమవారం నేలకొండపల్లి నందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో మరాఠ రాజ్య స్థాపకుడు, పోరాటయోధుడు చత్రపతి శివాజీ మహరాజ్ 394వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత బిజేపి పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మండల బిజేపి పార్టీ కార్యాలయం నుంచి చత్రపతి శివాజీ మహరాజ్ చిత్రపటం చేత పట్టుకుని, జండాలతో బిజేపి శ్రేణులు స్థానిక పిఎస్సార్ సెంటర్ వరకు పెద్దఎత్తున నినాధాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. శివాజీ మహరాజ్‌కు జై,జై అంటూ వారు నినాధాలు చేసారు. అనంతరం, స్థానిక పిఎస్సార్ సెంటర్ నందు భారతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహరాజ్ చిత్రపటంకు బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బిజేపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహరాజ్ పోరాట చరిత్రను ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్‌గౌడ్, బిజేపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, జిల్లా నాయకులు కోటి హనుమంతరావు, మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, మండల నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, కాళింగ వెంకటేశ్వర్లు, నాగాచారీ, ఉడుం కాశయ్య, రామాచారీ, సూరిబాబు, గోపి, గురజాల వీరబాబు, ఇస్లావత్ నాగేశ్వరరావు, దేవల నాయక్, బొమ్మ వెంకటేశ్వర్లు, మన్నె రాధాకృష్ణ, వినోద్, అనీల్, సురేష్, గోవింద్, రాంప్రసాదు, కారంగుల మురళి, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా బ్రహ్మయ్య పుట్టినరోజు వేడుకలు



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు, ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ ఉన్నం బ్రహ్మయ్య జన్మదినోత్సవంను పురస్కరించుకుని సోమవారం బిఆర్ఎస్ శ్రేణులు నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లోను, ముజ్జుగూడెం గ్రామం లోను ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. బర్త్‌డేకేక్‌ను కట్ చేసారు. మిటాయిలను అందరికి పంచారు. పుట్టినరోజు జరుపుకుంటున్న ఉన్నం బ్రహ్మయ్యకు పలువురు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ,రేణుబాబు దంపతులు, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, మండల బిఆర్ఎస్ నాయకులు గొలుసు రవి, కొండా కనకప్రసాదు, బాణోత్ శంకర్, పెద్దపాక వెంకటేశ్వర్లు, ఎస్‌కే.హుస్సేన్, వెంకటేష్, గార్లపాటి నర్సింహరావు, కుండా శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, కోటి శ్రీనివాసరావు, చాగంటి మధుసూదనరావు, కోదాటి శ్రీనివాసరావు మాదాసు ఆదాం, నాగేంద్రబాబు, శివకృష్ణ, అరుణ్, యలమంద, ఉదయ్, బచ్చలకూరి శ్రీనివాసరావు, దేగల నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య తరలి వెళ్ళిన కామేపల్లి గ్రామ ప్రజలు



*కామేపల్లి,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :*

అయోధ్య రాముడు దర్శనం కోసం కామేపల్లి గ్రామ ప్రజలు సోమవారం అయోధ్య తరలివెళ్ళారు. ఈ సందర్భంగా అయోధ్యలో నూతనంగా నిర్మించబడిన ఆలయాన్ని చూసేందుకు ఆలయంలో కొలువుదీరిన బలరాముని దర్శించుకొనుటకు గ్రామం నుంచి 25కుటుంబాలు ప్రత్యేక ట్రైన్‌లో అయోధ్య వెళ్ళారు. అనంతరం ఆబాల రామున్ని దర్శించుకొని ఇంతటి అపురూప దృశ్యాలు మధురానుభూతులు జీవితంలో మరిచిపోమని గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సొసైటీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన కాట్రాల రోశయ్య

*కామేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*

కామేపల్లి సొసైటీ అధ్యక్షులుగా కాట్రాల రోశయ్య సోమవారం బాధ్యతలను స్వీకరించారు.సొసైటీ అధ్యక్షులుగా పనిచేసిన తీర్దాల చిదంబరరావుపై 12మంది సొసైటీ డైరెక్టర్లు అవిశ్వాసంను ప్రకటించడంతో ముందస్తుగానే చైర్మన్ పదవికి రాజీనామా చేశారు.దీంతో ఉపాధ్యక్షులు కాట్రాల రోశయ్యను జిల్లా సహకార అధికారి చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.అట్టి ఉత్తర్వుల కాఫీని అందుకున్న రోశయ్య కామేపల్లి సొసైటీ కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు.సొసైటీ సీఈవో గాదె నాగయ్య,డైరెక్టర్లు, రైతులు, సొసైటీ సిబ్బంది సమక్షంలో బాధ్యలను స్వీకరించారు.అనంతరం చైర్మన్ రోశయ్య మాట్లాడుతూ....బ్యాంకు సమగ్ర అభివృద్ధికి, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.తనకు చైర్మన్‌గా అవకాశం రావడం ఆనందదాయకంగా ఉందన్నారు.ఈ సందర్భంగా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కాట్రాల రోశయ్యను రైతులు, గ్రామస్తులు, సొసైటీ డైరెక్టర్ దేవేండ్ల యాదగిరి, కాట్రాల రాంబాబు, నాగరాజు తదితరులు శాలువా కప్పి అభినందించారు.పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## పొన్నెకల్లు ప్రాథమికోన్నత పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ వితరణ



*కామేపల్లి,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం పొన్నెకల్లు ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు కేటీపీస్ అసిస్టెంట్ ఇంజనీర్ కొయ్యడ ముకుంద్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కోదాటి వెంకట్ (ఎన్‌ఆర్ఐ) వారి దాతృత్వంతో రూ. 35వేలు విలువ చేసే కంప్యూటర్, ప్రింటర్‌ని పాఠశాలకు సోమవారం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి ప్రవీణ్‌కుమార్, మండల కాంగ్రెష్ పార్టీ అద్యక్షులు గింజల నర్సింహారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. సహాయాన్ని అందించిన ముకుంద్, వెంకట్‌కి కృతజ్ఞతలు తెలిపి వారి దాతృత్వాన్ని కొనియాడడం జరిగింది. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, బాగా చదవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం కోటేశ్వరమ్మ, గ్రామ పెద్దలు వడియాల కృష్ణారెడ్డి, కోదాటి శ్రీనివాస్, యువజన నాయకులు, మాజీ పాలక మండలి సభ్యులు శీలాసాగరపు నగేష్, కోటి, వల్లబినేని అశోక్, శ్రీకాంత్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో స్కూల్ ఫస్ట్ వచ్చిన వారికి మొదటి బహుమతిగా గింజల నరిసంహారెడ్డి వారి తండ్రి కీర్తిశేషులు గింజల వెంకటప్పయ్య పేరు మీద రూ. 5,016లు బహుమతిని ప్రకటించారు. అదే విధంగా మరొక మొదటి బహుమతిగా కోదాటి శ్రీనివాస్ రూ. 10,016లు ప్రకటించారు. 2వ బహుమతిగా వడియాల కృష్ణారెడ్డి రూ. 5,016లు బహుమతిగా ప్రకటించారు. గ్రామం నుండి సహకారం అందిస్తున్న గ్రామ పెద్దలకు, నాయకులకు, గ్రామస్తులకు స్కూల్ హెచ్ఎం కోటేశ్వరమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## పట్టణ కాంగ్రేస్ మైనార్టీసెల్ కార్యవర్గం ఎన్నిక

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*





నేలకొండపల్లి పట్టణ కాంగ్రేస్ మైనార్టీసెల్ అధ్యక్షుడుగా షేక్.మైబల్లీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం నేలకొండపల్లి నందు పట్టణ కాంగ్రేస్ మైనార్టీసెల్ కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఈ కమిటి ఉపాధ్యక్షుడుగా షేక్.సుభాన్‌మియా, ప్రధాన కార్యదర్శిగా సోందుమియాతో పాటు కార్యవర్గ సభ్యులుగా ఇమ్రాన్, షేక్.రఫీ, మీరాసాహెబ్, ఆసీఫ్ , జహంగీర్, హయ్యూం తదితరులు ఎన్నికైనారు.

## ఐఎంఆర్ నూతన షాపింగ్ మాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

*కల్లూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*



కల్లూరు పట్టణంలోని మెయిన్ రోడ్ లో ఏర్పాటు చేసిన ఐఎంఆర్ నూతన షాపింగ్ మాల్‌ను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాపారాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ షాపింగ్ మాల్ యజమానులు ఎండి. ఇమ్రాన్, ఎండి. సాజిద్, కె. రాజ్‌కుమార్‌లకు శుభాకాంక్షలు చెబుతూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి చందర్‌రావు, ఏనుగు సత్యంబాబుతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో నడుద్దాం





రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి

**ఖమ్మం రూరల్/కూసుమంచి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడుస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం కూసుమంచిలో జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని సంత్ సేవాలాల్ మహారాజు చిత్రపటానికి పూలమాల వేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంత్‌సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు చిన్నతనం నుండే సేవాగుణం అలవర్చుకుని నలుగురికి సహాయ పడేవారన్నారు. లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చారని, 10 కోట్ల బంజారా ప్రజలు ఎక్కడెక్క డున్నా ఒకేరకంగా మాట్లాడు కోగలు తున్నారన్నారు. తమ కట్టు బాట్లు, ఆచార వ్యవ హారాలు, విలక్షణమైన దుస్తులు, ఆభర ణాలతో బంజారాలు తమ ప్రత్యే కతను నిలుపుకుం టున్నారని మంత్రి



అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని, మానవ హింస, మద్యం, ధూమపానం లాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారన్నారు. సామాన్యునిగా పుట్టి అసామాన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు సంత్ సేవాలాల్ అని మనిషి మనిషిగా ఎలా ఎదగాలో తెలియజెప్పారన్నారు. ఆదర్శవంతమైన ఆయన జీవితాన్ని అందరూ ఆచరించాలని ఆయన జయంతి, వర్ధంతులను తెలంగాణ ప్రభు త్వం అధికారికంగా నిర్వహి ంచడం జరుగు తుందని మంత్రి తెలిపారు. కార్యక్ర మంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జి.గణేష్, మండల ప్రత్యేక అధికారి కె.శ్రీరామ్, గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయలక్ష్మి, కూసు మంచి, ఖమ్మం రూరల్, తిరుమ లాయపాలెం, నేలకొండపల్లి తహశీల్దార్లు సురేష్, రాంప్రసాద్, రామకృష్ణ, గౌరిశంకర్, కూసుమంచి ఎంపిడిఒ వేణుగోపాల్‌రెడ్డి, ఇరిగేషన్ ఇఇ వెంకటేశ్వర రావు, నాయకులు ధరావత్ రాంమూర్తి, తేజా వత్ భాస్కర్, జర్పుల భద్రు, నరేష్, భూక్యా సురేష్, బోడా మంగి లాల్, భూక్యా చంద్రు, స్థానిక ప్రజాప్రతినిధులు రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారాయ ణ, మద్దినేని స్వర్ణ కుమారి పాల్గొన్నారు.



## ప్రతీ దరఖాస్తును పరిష్కరించాలి

### - గ్రీవెన్స్‌డేలో విజ్ఞప్తులు స్వీకరించిన కలెక్టర్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 19 – ప్రభాతవార్త:**

గ్రీవెన్స్ డేలో ప్రజలు అందించిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తులను పరిష్క రించకపోతే అందుకు తగిన కారణాలను తెలి యజేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలని అన్నారు. అనంతరం దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌వో రవీంద్రనాథ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మం సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఏసీపీలు

**ఖమ్మంక్రైం, ప్రభాతవార్త :**



ఖమ్మం రూరల్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన బీ.తిరుపతిరెడ్డి, ట్రాఫిక్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించి బీ.శ్రీనివాసులు సోమవారం పోలీసు కమీషనర్ కార్యాలయంలో పోలీసు కమీషనర్ సునీల్‌దత్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# గ్రీవెన్స్‌డే దరఖాస్తులకు ప్రాధాన్యత

### త్వరితగతిన సమస్యలు పరిష్కరించండి...

### అధికారులకు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాలు

**ఖమ్మం,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**

గ్రీవెన్స్‌డే దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్‌డేను పురస్కరించుకొని నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశలిస్తూ, ఆయా శాఖాధికారులకు కలెక్టర్ ఫార్వార్డ్ చేశారు. ఎర్రుపాలెం మండలం పెద్దగోపవరం రెవిన్యూ పరిధిలో సర్వే నెం. 402/35/1/1,లో 33కుంటలు మిస్సింగ్ సర్వే నెంబరుకు సంబంధించి, తిరుమలాయపాలెం మండలంకు చెదిన మిట్టకోట భద్రయ్య తనకు హస్నాబాద్ రెవిన్యూ పరిధిలో సర్వే నెం. 116/ఈ ఎకరం 20కుంటలు పట్టాల్యాండ్ నుండి అసైన్డ్ ల్యాండ్‌గా నమోదు కాబడినదని సమర్పించిన దరఖాస్తును,తిరుమలాయపాలెం మండలం బీరోలుకు చెందిన మన్నెపల్లి అశోక్ లనకు బీరోలు రెవిన్యూ పరిధిలో సర్వే నెం. 131/ఎ2, 135/ఎ1/ఎ2లో గల భూమిని నిషేధిత జాబితాలో నమోదు కావడం జరిగినందని సమర్పించిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపారు. వేంసూరు మండలం మర్లపాడుకు చెందిన గత్తం మౌనిక, దారా కృష్ణవేణి, కట్టా రాజకుమారి, దారా నాగకన్య, మర్లపాడు గ్రామం అంబేద్కర్ కాలనీ అంగన్వాడీ కేంద్రం నిర్వాహణ సరిగా లేదని, ఏలాంటి పౌష్టికాహారం అందించడం లేదని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా



సంక్షేమ అధికారిని ఆదేశించారు. మధిర మండలంకు చెందిన యలగందుల గోపిచంద్ తనకు బ్రెయిన్ ట్యూమర్ వల్ల కండ్లు కనిపించడం లేదని తనకు 30శాతం సదరన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని, తనకు ఎటువంటి పింఛను రావడం లేదని, తన కండ్లను పరిశీలించి సదరన్ సర్టిఫికెట్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అదికారికి సూచించారు. ఖమ్మం నగరం కొత్తగూడెంకు చెందిన వరికుప్పల కృష్ణవేణి తమకు ఖాళీ స్థలం ఉన్నదని, ఆర్థిక స్తోమత లేక ఇంటి నిర్మాణం చేయలేకపోయామని, ఇంటి నిర్మాణం కొరకు మహాలక్ష్మీ పథకం కింద ఆర్థిక సహాయం అదించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన నిమిత్తం ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్‌కు సూచించారు. వేంసూరు మండలం మర్లపాడు గ్రామంకు చెందిన పల్లి భాస్కర్ తనకు పట్టా నెం. 198, సర్వే నెం. 1856/73లో ఒక ఎకరం మెరక భూమి కలదని, అట్టి భూమి ప్రహణీ కోసం దరఖాస్తు చేయగా తమ నాయనమ్మ పిల్లి శాంతమ్మ పేరుమీద వచ్చినదని, తమ పేరున మార్పి పాస్ బుక్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తహశీల్దార్ ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం జూపెడ గ్రామంకు చెందిన దొడ్డ శ్రీనివాసరెడ్డి తనకు జూపెడ గ్రామంలో సర్వే నెం. 162లో 3ఎకరముల భూమి కలదని, అట్టి భూమి నరుండి దారి ఇవ్వడంతో విభేదాలు తలెత్తడం జరుగుచున్నదని, అట్టి భూమిని సర్వే చేసి డొంక మార్గం చూపించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడిని ఆదేశించారు. గ్రీవెన్స్‌డేలో అదనపు కలెక్టర్లు బీ సత్యప్రసాద్, డి మధుసూదన్ నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్ సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పేరుతో నకిలీ బృందం ఆశ్రమ గిరిజన పాఠశాలలో తనిఖీలు



### సదుపాయాలు సరిగా లేవని పై అధికారులకు నివేదిస్తామని..

### రూ.లక్ష డిమాండ్




**కామేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పేరుతో నకిలీ బృందం ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తనిఖీలు నిర్వహించి సదుపాయాలు సరిగా లేవని.. బెదిరించి మ్యాట్రిన్‌ను రూ.లక్ష డిమాండ్ చేశారు.అట్టి డబ్బులు ఇవ్వలేమని తెల్పి చెప్పడంతో బెదిరింపులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన మండల కేంద్రమైన కామేపల్లిలో సోమవారం చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు....పోలీసులు, మ్యాట్రిన్ బి.వసంత, పాఠశాల ఉపాధ్యాయుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.... ఖమ్మంకు చెందిన జర్పుల స్రవంతి, భూక్యా వెంకటేశ్వర్లు, మరికంటి శేఖర్, భూక్యా రెడ్డి, షేక్ ఫరీద్ 5గురు సభ్యులు కారులో కామేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తనిఖీ పేరుతో విచ్చేశారు. పాఠశాలలో తనిఖీ చేసి సదుపాయాలు సరిగా లేవని ఈ విషయాన్ని సంబంధిత జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తామని హెచ్చరించారు.అట్టి నివేదికను నిలుపుదల చేయాలంటే తమకు రూ.లక్ష ఇవ్వాలని కోరారు.అంత డబ్బులు ఇవ్వలేనని మ్యాట్రిన్ వసంత తెల్పి చెప్పడంతో డబ్బుల కోసం బెదిరింపులకు పాల్పడ్డారు.భయభ్రాంతులకు గురి చేశారు.దీంతో అనుమానం వచ్చిన మ్యాట్రిన్ పోలీసులకు సమాచారం అందించారు.ఈ మేరకు లిఖిత పూర్వకంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.దీంతో ఆ 5గురు సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్, పోలీసులు తెలిపారు.ఈ బృందంను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ బృందం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలో తనిఖీల పేరుతో బెదిరింపులతో డబ్బులు వసూళ్లకు పాల్పడినట్లు తెలుస్తుంది.అందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.